RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



05 ఏప్రిల్ 2025 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:262

## ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడబోదు

### ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడబోదని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా, ఆచరణ యోగ్యంగా విధాన పత్రం ఉండాలని చెప్పారు.

ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు, ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సూచించారు. విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు



తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి ఐసీసీసీలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు.

దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని చెప్పారు.వివిధ రాష్ట్రాల్లో జరిపిన పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

1960 దశకం నుంచి ఇప్పటివరకు విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ (లోక్‌సత్తా జేపీ)వివరించారు. విద్యా వ్యవస్థలో తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొ. పీఎల్ విశ్వేశ్వరరావు , డా. చారుకొండ వెంకటేష్ కె. జ్యోత్స శివా రెడ్డి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డైరీ 2025 ఆవిష్కరించిన

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**ఏప్రిల్ 04:ప్రెస్ క్లబ్ హైదరాబాద్ 2025 సంవత్సరపు నూతన డైరీ ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన క్యాంప్ కార్యాలయం లోశుక్రవారం నాడు విడుదల చేశారు.ప్రెస్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు ఎల్.వేణుగోపాలనాయుడు, ప్రధాన కార్యదర్శిఆర్.రవికాంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు కె.శ్రీకాంత్రావు,సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్,కార్యవర్గ సభ్యులు బ్రహ్మాండభేరి గోపరాజు, పి.బాపురావు,టి.శ్రీనివాస్ తదితరులు డైరీ ఆవిష్కరణలో పాల్గొన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాగ్రెస్ ప్రభుత్వమే జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందని భట్టి తెలిపారు.ప్రెస్ క్లబ్ కు స్థలాన్ని కేటాయించాలని అధ్యక్ష ,ప్రధానకార్య దర్శులు, పాలకమండలి ఉపముఖ్యమంత్రి ని కోరారు. ప్రభుత్వంనుంచి ప్రెస్ క్లబ్ కు ముఖ్యంగా జర్నలిస్టులకు పూర్తి సహాయసహకారాలు అందిస్తామని భట్టి హామీనిచ్చారు.సామాజిగూడా లోని ప్రెస్ క్లబ్ కు

ప్రస్తుత స్థలం కేటాయింపు కోసం ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ పాలకమండలి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి పూల మొక్కను బహూకరించి శాలువాతో సత్కరించారు.

## ఉద్యోగులపెండింగ్... బిల్లులకు త్వరలోనే మోక్షం..!

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టిని కలిసి వినతిపత్రం అందించిన ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు**

**- సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం**

**- త్వరలోనే విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం హామీ**



**హైదరాబాద ప్రజాబలం ప్రతినిధి:శుక్రవారం 4 :** ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఉదయం ప్రజా భవన్ లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను లచ్చిరెడ్డి డిప్యూటీ సీఎం కు వివరించారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ తో పాటు రాష్ట్ర స్థాయిలో మా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ అనివార్యత ను వివరించారు.

ఉద్యోగుల జేఏసీ చైర్మన్, నాయకుల వినతిపై సానుకూలంగా స్పందించిన బట్టి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని, త్వరలోనే పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేస్తామని హామీనిచ్చారు. డిప్యూటీ సీఎం ను కలిసిన వారిలో డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, జనరల్ సెక్రటరీ రమేష్ పాక తదితరులు ఉన్నారు.

## వరద నివారణకు సమగ్ర చర్యలు తీసుకోండి:

### కమిషనర్ ఇలంబర్తి



**యాకత్‌పూర ప్రజాబలం:**ఏప్రిల్ 04: నగరంలో కురిసిన వర్షాలకు హాకీంపేట్ వరద ప్రవాహం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా శాశ్వత పరిష్కారం చేసేందుకు పూర్తి ప్రణాళికను సిద్ధం చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, ఎస్ ఈ రత్నాకర్, ఇతర అధికారులతో కలిసి వరద ముంపుకు గురైన ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు.

బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీ, లోటస్ ఫాండ్ నుండి వర్షపు వరద ప్రవాహం హకీం పేట్ నుండి బల్కం చెరువులోకి వెళుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్ కు వివరించారు. గతంలో వరద రాలేదని హెచ్ ఎండిఏ లే ఔట్ చేయడం మూలంగా వర్షం కురిసినప్పుడు వరద వస్తున్నట్లు స్థానికులు తెలిపారు.



గతంలో లే ఔట్ చేయక ముందు చెట్లు ఉండటం మూలంగా ఎక్కువ వరద రాలేదని, ఇటీవల కురిసిన వర్షాలకు హకీంపేట్ కు లే అవుట్ మట్టితో వరద వస్తుందని తెలిపారు. వరదలో వచ్చిన మట్టిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి డి పి ఆర్ తయారు చేసి పంపాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, ఎస్.ఈ రత్నాకర్, కార్వాన్, జూబ్లిహిల్స్ ఈ.ఈ లు వెంకట శేషాచలం, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని కలిసిన మమతా సంతోష్‌గుప్తా



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని గన్‌ఫౌండ్రీ డివిజన్ కాంగ్రెస్ నాయకురాలు మమతా సంతోష్‌గుప్తా గన్‌ఫౌండ్రీడివిజన్‌లో గత వారంరోజులుగా ప్రజల వద్దకు కాంగ్రెస్ పార్టీ ప్రజాసమస్యల కొరకు పాలెస్ కాలనీ బొగ్గులకుంటా ,గౌలీగుడా ,ఇసామియా బజార్ ,నానామియా గల్లీ గద్వాల్ కాంపౌండ్ బడీచోడీ విజిటేబుల్ మార్కెట్ సూర్యాలోక్ కాంప్లెక్స్ లైన్ మెడ్విన్ హస్పిటల్ తదితర బస్తీలలో పర్యటించి వారి ఇబ్బందులను తెలుసుకుని సంబందిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి ఆ సమస్యలకు కావల్సిన బడ్జెట్‌ను కేటాయించాలని గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ కలిసి డివిజన్ లోని సమస్యలను వివరించి వినతి పత్రం అందజేయడం జరిగినది.మేయర్ సానుకూలంగా స్పందించి డివిజన్‌కు సంబంధించిన అభివృద్ధి పనులకు సహకరిస్తానని తెలిపారని మమతా సంతోష్‌గుప్తా అన్నారు.

ప్రజాబలం

05 ఏప్రిల్ 2025 శనివారం

# బెట్టింగ్ యాప్‌లను నిషేధించలేరా?

ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు.. ఇలా చెప్పుకుంటూపోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన రాష్ట్రాల్లో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వర్టైజ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ బెట్టింగ్ యాప్‌లను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు. కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు కూడా ఉన్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు కొంతమంది ఇవి నిషేధించినవని, వీటి తీవ్రత ఈ స్థాయిలో ఉంటుందని తెలియక ప్రమోట్ చేశామని తప్పించుకుంటున్నారు. ఇదే బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబారు లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆ యా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. మన రాష్ట్రంలో 1974లో ఎ.పి. గేంబ్లింగ్ యాక్ట్ వచ్చినా గోవా, సిక్కిం తదితర రాష్ట్రాల్లో ఉండడంతో ఇక్కడ నియంత్రణ సాధ్యం కాలేదు. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు కేంద్ర రెవెన్యూ సెక్రటరీయే ప్రకటించారంటే దీని ఆదాయంపై ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వున్నదో అర్థమౌతోంది. ప్రజలు ఎలా పోయినా పరవాలేదు. మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. అంటే సులభంగా ఆదాయం రావడమనేది ప్రజలకే కాదు, ప్రభుత్వాలకు కూడా అలవాటయ్యిందనే వాదనలకు బలం చేకూర్చినట్లయ్యింది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందనే పేరుతో దీనిపై నియంత్రణ చేయకపోవడం దుర్మార్గం. ఈ ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే.. విలాసాల కోసమో, సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతోనో మోసపోతుంటే... అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు ఎందుకని ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదు? సాంఘికంగా ఇంతటి ప్రభావాన్ని చూపుతున్నవాటిని ఎందుకు నిషేధించలేకపోతున్నవి? కేవలం వీటి ద్వారా ప్రభుత్వాలకు వచ్చే ఆదాయమే కొలమానమా? ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి గురించి నిత్యం వల్లె వేస్తూ వుంటుంది. మరి యువత ఈ బెట్టింగ్, జూదం యాప్‌ల ద్వారా నాశనమైపోతుంటే పట్టనట్లుండడం ఏం దేశభక్తి? ఇటువంటి వాటిని నిషేధించవద్దని ఎవరూ చెప్పలేదు. మరి ఎందుకు నిషేధించడం లేదు? అనేక దేశాల్లో 1949 లోనే ఇటువంటి బెట్టింగ్, జూదాలను సంఘ విద్రోహ చర్యలుగా పరిగణించి నిషేధించాయి. మన దేశంలో కూడా దేశవ్యాప్తంగా ఒకే చట్టం రావాలి. వీటిని అడ్డగోలుగా ప్రమోట్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వీటి సూత్రధారులను, మోసగించి విదేశాలకు పారిపోయిన వారిని దేశంలోకి రప్పించి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి. యువత బెట్టింగ్, జూదం, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా పరివర్తన కలిగించాలి. యువతకు ఉపాధి కల్పనపై ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలి. కుటుంబాల్లో కూడా ఇటువంటి జూదాల జోలికి వెళ్లకుండా రెగ్యులర్‌గా కనిపెట్టుకుంటూ ఉండాలి. అప్పుడే యువతను ఈ బెట్టింగుల నుండి కాపాడుకోగలం.

# షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు::రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూ సమస్యలను 10 రోజుల్లో పరిష్కరించాలి**

**ఎస్సి, ఎస్టీ ప్లాన్ నిధులు పక్కదారి పట్టడానికి వీలు లేదు**

**ఆసుపత్రిలో అత్యధిక ప్రసవాలు విజయవంతంగా నిర్వహించడం అభినందనీయం**

**ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ కు సోలార్ ప్యానల్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -04:(ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గితే, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, కుశ్రము నీలాదేవి, రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులు ఉదయము మేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించుకున్నారు. ఐ.డి.ఓ.సి వద్ద కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. పోలీసు వారి చే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో 4 వేల 313 ఎకరాలకు సంబంధించి 6029 మంది రైతులు పోడు పట్టాల కోసం దరఖాస్తు చేసుకోగా 1614 మంది రైతులకు 2860 ఎకరాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పెండింగ్ ఆర్.ఓ.ఎఫ్.ఆర్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, అర్హులైన ఎస్టీ రైతులందరికీ పట్టాలు అందాలని 10 రోజులలో సమస్య పరిష్కారం కాకపోతే సంబంధిత అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించి చేపట్టిన పనులకు 1 కోటి 8 లక్షల నిధులను మంజూరు కోసం సింగరేణికి రాసామని అధికారులు తెలుపగా, సంబంధిత వివరాలు అందిస్తే సింగరేణి సి.ఎం.డి తో మాట్లాడి ఆ నిధులు వెంటనే మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎస్సీ ఎస్టీ చైర్మన్ హామీ ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టడానికి వీలు లేదని ఆయన స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్, రోడ్డు భవనాలు, ముఖ్య ప్రణాళిక అధికారి పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో నిధులు పక్క దారి పట్ట వద్దని , ఎక్కడైనా నిధులు దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. సబ్సిడీ కింద ప్రభుత్వం మంజూరు చేసే మొత్తం సద్వినియోగం జరిగి యూనిట్లకు గ్రౌండ్ అయ్యే విధంగా ప్రత్యేక చోరువ చూపాలని అన్నారు. సీ.ఎం.ఓ. కార్యాలయం లో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు బాగా పనిచేస్తున్నారని మంచి పేరు ఉందని, ఆ పేరు కాపాడుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఎటువంటి మరణాలు లేకుండా మాతా శిశు ఆసుపత్రిలో ప్రసవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న వైద్య బృందానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ అభినందనలు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకుంటున్నారని ఆయన అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లలో విద్యార్థిని విద్యార్థుల రక్షణ కై, కుక్కలు, కోతుల సమస్య పరిష్కారం కోసం కు సోలార్ ప్యానల్ ఫెన్సింగ్ ఏర్పాటు ప్రతిపాదనలు 7 రోజుల్లో సిద్ధం చేయాలని, అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి విడుదల అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పై 233 ఫిర్యాదులు రాగా 233 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశామని, 136 చార్జి షిట్ దాఖలు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులు శిక్ష వచ్చేలా సాక్ష్యాలను ప్రవేశ పెట్టాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో ఎఫ్.ఐ.ఆర్ నమోదైన కేసులో 116 మందికి, చార్జి షిట్ దశలో 57 మందికి మొత్తం కోటి 28 లక్షల 87 వేల 500 రూపాయల పరిహారం చెల్లించడం జరిగిందని, మిగిలిన 194 బాధితులకు చెల్లించాల్సిన కోటి 45 లక్షల 30 వేల రూపాయలు త్వరగా మంజూరు చేసేలా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలీస్ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కొరకు తహసిల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఎస్సీ ఎస్టీలకు 100% పని దినాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో చల్లని త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఎస్సీ,ఎస్టీ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లలో ప్రభుత్వం రూపొందించిన డైట్ మెన్యూ ను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. స్టడీ సర్కిల్ లో విద్యార్థులకు అవసరమైన వస్తువులు కల్పించాలని అన్నారు. స్వయం ఉపాధి కల్పన పథకం కింద రాజీవ్ వికాసం ద్వారా ఎస్సీ ఎస్టీ యువతకు అర్హత మేరకు రుణాలు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ శాఖలలో ఎస్సీ,ఎస్టీ అధికారులకు రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులు సజావుగా పారదర్శకంగా వచ్చేలా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నియామకాలలో సైతం 15% ఎస్సీలకు రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్ కోసం అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల సూచనలు, ఆదేశాలను అధికారులు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. సభ్యులు వివిధ అంశాల పై కోరిన సమాచారాన్ని, ప్రతిపాదనలను నిర్దిష్ట సమయంలో అందించాలని అన్నారు. ఎస్సీ,స్టడీ సర్కిల్ కోసం భూమి కేటాయింపు చేయడం జరిగిందని, అక్కడ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కొరారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ప్రజల నుండి వారి సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏ.ఎస్పీ. శేషాద్రిని రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి రాధా భాయి, డి.ఎస్పీ. చంద్ర శేఖర్ రెడ్డి,జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు,వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంటి పండగ సన్న బియ్యంతో ఇందిరమ్మ రాజ్యంలో



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.**.సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకుమరింత లాభం చేకూరుతుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్ అలీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గుల్జార్ మార్కెట్ లోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు ఉంటాయని,వీటి ద్వారా రక్తహీనత, జీర్ణ సమస్యలు రావని చెప్పారు. లబ్ధిదారులు రేషన్. ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుకు 6 కిలోల చొప్పున బియ్యం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోతాజా మాజీ కౌన్సిలర్ తౌహీద్ ఉద్దీన్ ఏరప్పు, లబ్ధిదారులు.నాయకులు అజర్ హుస్సేన్,నాజీమ్, అత్తర్, ముఖిత్,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు

# మర్పల్లిలో నిత్యం పూలమాలతో ముస్తాబవుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ( ప్రజాబలం ఏప్రిల్ 4)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం మర్పల్లి టౌన్ లో ఏప్రిల్ ఒకటి నుండి ఏప్రిల్ 14 వరకు నిత్యం పూలమాలలతో అలంకరించబడుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, ప్రెసిడెంట్ శివ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం కృషిచేసి తన సర్వస్వాన్ని ధారపోసిన గొప్ప మహనీయుడు మన బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు

## టీటీడీకి రెండు మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వ్యాన్లు విరాళం

తిరుమల, ఏప్రిల్ 04 తిరుమల శ్రీవారికి శుక్రవారం బెంగళూరులోని ఎం.ఎస్.రామయ్య విద్యా సంస్థలకు చెందిన ఎం.ఎస్.సుందర్ రామ్ అనే భక్తుడు అన్న ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేసేందుకు రూ.45 లక్షల విలువైన అశోక్ లేల్యాండ్ కంపెనీకి చెందిన రెండు బడా దోస్త్ మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వ్యాన్లను విరాళంగా అందించారు. ముందుగా అలయం వద్ద ఈ వాహనానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనం తాళాలను టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ ఈ అత్యాధునిక వాహనాలు భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు బాగా ఉపయోగపడతాయని చెప్పారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంలో కూడా క్యూలైన్ల వెంబడి ప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేసేందుకు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఈ వాహనాలతో ఒకేసారి 03వేల మందికి అన్న ప్రసాదాలు పంపిణీ చేయవచ్చన్నారు. ఈరోజు నుండి ఈ వాహనాలను వినియోగించనున్నట్లు వెల్లడించారు. దాతలు ప్రస్తుతం రెండు వాహనాలను విరాళంగా ఇచ్చారని, మరో వాహనం డిజైనింగ్ లో ఉన్నందున త్వరలో అందివ్వనున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ట్రాన్స్ పోర్ట్ డిపో మేనేజర్ లక్ష్మి ప్రసన్న, ఇన్ ఛార్జ్ డీఐ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గం శుక్రవారం నాడు వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎన్నికల అధికారి శివకుమార్ నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి ఎన్నికల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ఏ విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వి.మహేష్, సంయుక్త కార్యదర్శిగా ఎన్. మల్లేశం, కోశాధికారిగా జె. శ్రీకాంత్, గ్రంథాలయ కార్యదర్శిగా నిజాముద్దీన్ రషీద్, క్రీడలు మరియు సంస్కృతిక కార్యదర్శిగా టి. శ్రీనివాస్, మహిళా ప్రతినిధిగా మంజుల రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులుగా టీ. బుచ్చయ్య, జి. సుభాష్ చందర్, జీ. నరసింహ, పి. మానిక్ రెడ్డి, కె. రాములు, ఎన్. దత్తాత్రి, జి. భాస్కర్ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తనను 9 వ సారి గెలిపించిన న్యాయవాదులందరికి ధన్యవాదాలు తెలుపుతూ తన సేవలు బార్ అసోసియేషన్ లో కొనసాగుతూ ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు

# మహనీయులను స్మరించుకోవడం మన కర్తవ్యం. డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంజులాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతీ వ్యక్తిపై ఉందన్నారు.అందుకే ప్రజలను జాగృతం చేసేందుకు ప్రతీ గ్రామం,వార్డులో ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను,ఖానాపూర్ నియోజకవర్గ జై బాపు,జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ ఇన్ ఛార్జ్ రామ్ భూపాల్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అప్పాల గణేష్,నిర్మల్ కార్యక్రమ ఇన్ ఛార్జ్ రాజురా సత్యం, సేవాదళ్ రాష్ట్ర నాయకులు ఎంబడి రాజేశ్వర్,కౌన్సిలర్లు నల్లూరి పోశెట్టి,దర్శనం సాయన్న,నేరెళ్ల వేణు,ఎస్పీ రాజు,సాయిండ్ల శ్రీధర్,కత్తి నరేందర్,గంగోని బురాజ్,కొండ శ్రీనివాస్,గంగోని బురాజ్,వాజీద్ ఖాన్,జునైద్ మెమన్,అర్షద్,చిరంజీవి,నర్సారెడ్డి,నరేందర్,ఎంబడి రాకేష్ ,సభ కలీం,నాయకులు గాజుల రవికుమార్, గడ్డింటి ప్రశాంత్,గుల్లె రాజన్న,తదితరులు పాల్గొన్నారు

## పంటలు నష్ట పోయిన రైతులకు ఎకరాకు 50 వేలు ఇవ్వాలి

**సింగూర్ ఎడుమ కాలువలను వెంటనే పూర్తి చేయాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి: జిల్లా వ్యాప్తంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను కోరారు.నేడు సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వరి,జొన్న ఇతర పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారన్నారు. సంబంధిత అధికారులు పంటల పర్యటన నిర్వహించి నష్టపోయిన పంటలకు అంచనా వేసి నష్ట పోయిన రైతుల ఎకరాకు 50 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సింగూర్ ఎడుమ,కుడి కాలువలకు 2008లో బడ్జెట్ కేటాయించినప్పటికీ 17 సంవత్సరాలుగా ఎందుకు కాలువల నిర్మాణం పూర్తి కాలేదని వెంటనే పూర్తి చేయాలని అన్నారు.అవసరం అయినా నిధులు కేటాయించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, రాజయ్య,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# బిడియల్ భానూర్ పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

మిస్సింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక దృష్టి సారించాలి.

ఆన్లైన్ బెట్టింగ్స్, సైబర్ ఫ్రాడ్స్ గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/బిడియల్ భానూర్ పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. శుక్రవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.అనంతరం స్టేషన్ రికార్డ్లను తనిఖీ చేస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు, ముఖ్యంగా మిస్సింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, మిస్సింగ్ పర్సన్స్ ను ట్రేస్ చేయాలని అన్నారు. ప్రతి వర్టికల్ కు ఒక అధికారిని నియమించి, రికార్డ్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని యస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. సిబ్బంది అధికారులు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, సివిల్ తగాదాలలో తలదూర్చకూడదు అన్నారు. సిబ్బంది అధికారులు 24/7 అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో కృషి చేయాలని అన్నారు. హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్తులపై నిఘా ఉంచాలని అన్నారు. నైట్ బీట్, పెట్రోల్లింగ్ అధికారులు వీధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు,మన చుట్టూ జరుగుతున్న ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్ గురించి,రోడ్డు ప్రమాదాల గురించి జిల్లా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధాన కూడళ్లలో ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయడం,బోలార్డ్స్, రాంబుల్ స్ట్రిప్స్ వేయించడం మరియు తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్ లు గుర్తించి, సూచిక బోర్డు లను ఏర్పాటు చేయాలని అన్నారు. విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ఈ-పెట్టి కేసులు నమోదు చేయాలని యస్.హెచ్.ఒ కు పలు సూచనలు చేశారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించడం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి పట్టణం సదాశివపేట పట్టణాల్లో మరియు తదితర గ్రామాల్లో గత కొన్ని రోజులుగా నీటి సమస్య తీవ్రమైంది... పట్టణంలోని వార్డులకు తాగునీటిని అందించక మున్సిపల్ అధికారులు సతమతం అవుతున్నారు,మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ అవ్వడంతో సమస్య ఏర్పడిందని మున్సిపల్ అధికారులు చెప్తున్నారు నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంబంధిత అధికారులతో మాట్లాడి నీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి సస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు నీటి కొరత తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో బోరు మోటార్ వేయాలని కోరారు తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు,సుదూర ప్రాంతాల గ్రామాలు, తండాల్లో నీటి సమస్యను తీర్చాలని వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటి సస్యను పరిష్కరించాలి కోరారు.

## సన్న బియ్యం సరఫరా పై సమీక్ష జిల్లా కలెక్టర్ గౌతం




**ప్రజా బలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 4:** ఈరోజు గౌతమ్పటూరు జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారి అధ్యక్షతన పౌరవసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణబాయి స్టేజ్ 1 కాంట్రాక్టర్స్ తో సన్న బియ్యం పంపిణీ పై సమీక్ష సమావేశం జరిగింది. దీనికిగాను ఇప్పటివరకు సన్న బియ్యం రేషన్ షాప్స్ కి ఎంత పంపిణీ జరిగింది ఇంకా ఎంత జరగాల్సి ఉన్నదని అడిగి తెలుసుకోవడం జరిగింది మరియు జిల్లాలో గల గోదాముల్లో సన్నబియ్యం నిల్వ లపై ఆరా తీయడంతో పాటు సమీక్ష నిర్వహణ కొన్ని సూచనలు జారీ చేశారు. సకాలంలో సరుకులు గోడౌన్ కు చేరే విధంగా వెహికల్స్ పెట్టుకోవాల్సింది సూచనలు చేశారు. సన్న బియ్యం పంపిణీలో ఎటువంటి ఆలస్యం జరగకుండా జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి. ఇతర జిల్లాల నుండి మేడ్చల్ జిల్లాకు స్టేజ్ 1 మూమెంట్ ద్వారా వచ్చే సన్న బియ్యం సకాలంలో రావడానికి డిప్యూటీ తాసిల్దార్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రేషన్ షాప్ డీలర్స్ కి ప్రజా కంపెనీలో ఏదైనా అవకతవకలు గమనించారో కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా మేనేజర్ పౌరసరఫరాల అధికారికి ఆదేశాలు జారీ చేశారు.

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ........




**ప్రజాబలం కొల్చారం మండలం ఏప్రిల్ 4 .** కొల్చారం మండలం అన్ని గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు నర్సాపూర్

శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ. బంగారం ఇంకెప్పుడు ఇస్తారు. మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్

కొల్చారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి చెక్ లబ్ధిదారులకు శుక్రవారం నాడు నర్సాపూర్ పట్టణంలో సుమారు 100 చెక్కులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అన్ని గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు లబ్ధిదారులను వెంబడ తీసుకుపోయి ఓ ప్రైవేట్ గార్డెన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో లబ్ధిదారులకు సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేసినట్లు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి కరెంటు ఉమాదేవి రాజా గౌడ్ కొల్చారం గ్రామ ఉపసర్పంచ్ చెన్నయ్య వివిధ గ్రామాలకు చెందిన బి ఆర్ ఎస్ నాయకులు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయించారు ఈ సందర్భంగా మేఘమా సంతోష్ కుమార్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష 116 ఇచ్చిన మాట వాస్తవమని కాంగ్రెస్ పార్టీ అధికారం కి రాగానే తులం బంగారం ఇస్తామన్న మాట ఎక్కడికి వెళ్లిందని ఎద్దేవ చేశారు మోసాలకు పుట్టినిల్లు కాంగ్రెస్ పార్టీని టిఆర్ఎస్ ప్రభుత్వం చేసేది చెబుతుందని చెప్పింది చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# కొలిక్కి వస్తున్న పాస్టర్ ప్రవీణ్ కేసు

రాజమండ్రి ఏప్రిల్ 4, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై దర్యాప్తు ఓ కొలిక్కి వచ్చింది కానీ, ఇంకా పూర్తి కాలేదు. అది కేవలం ప్రమాదమా, లేక ఆయన మరణానికి ఇంకేదైనా కారణం ఉందా అనే విషయంలో పోలీసులు ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వలేదు. ఈలోగా రకరకాల వీడియోలు మీడియాలో, సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. సీసీ టీవీ ఫుటేజీలు, ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటలు, టీస్టాల్ ఓనర్ చెబుతున్న మాటలు.. ఇలా ఇవన్నీ క్రోడీకరించి చూస్తే అది కేవలం ప్రమాదమే అనే విధంగా ఈ కేసుకి ఓ ముగింపు వచ్చే అవకాశం ఉంది.సీసీ కెమెరాల ఫుటేజీలను కూడా కొంతమంది నమ్మడం లేదు. అదే సమయంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటల్ని కూడా కేఏపాల్ వంటి వారు నమ్మడం లేదు. ఒకవేళ ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిందే నిజమైతే, పాస్టర్ ప్రవీణ్ మద్యం మత్తులో ఉండి ఉంటే, ఆయన్ను అప్పుడే అరెస్ట్ చేసి ఉండాలి కదా అనేది పాల్ ప్రశ్న. డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది నేరం కాబట్టి.. ఆయనను అరెస్ట్ చేసి ఉండాలని, బండి నడిపేందుకు అనుమతించకుడా ఉండాల్సిందని అంటున్నారు పాల్. ఒకవేళ అప్పుడే ప్రవీణ్ ని ట్రాఫిక్ కానిస్టేబుల్ వారించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు కదా అని అంటున్నారు పాల్. అది యాక్సిడెంట్ కాదు, ముమ్మాటికీ హత్యేనంటున్నారు పాల్.ప్రవీణ్ పగడాల మృతి విషయంలో నిజాలన్నీ బయటకు రావాలని డిమాండ్ చేస్తున్నారు కేఏపాల్. తాను సుప్రీంకోర్టులో కేసు వేస్తానంటున్నారాయన. ఏపీ హైకోర్టుకి వెళ్తానని, ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టులో ఈ విషయాన్ని రెయిజ్ చేస్తానని, సీబీఐ నుంచి ఎఫ్బీఐ దాకా విచారణ కోరతానని అంటున్నారు. తాను ఇవన్నీ చేయకముందే ఏపీ పోలీసులు నిజా నిజాలు బయటపెట్టాలంటున్నారు. ప్రవీణ్ సొంత సోదరి చెప్పిన మాటలు కాకుండా, ఎవరో ట్రాఫిక్ ఎస్సై చెబితే అతను ప్రవీణ్ పగడాల అని నమ్మేస్తారా అని ప్రశ్నిస్తున్నారు పాల్.ఎన్ని సీసీ టీవీ ఫుటేజీలు వచ్చినా నమ్మేది లేదని అంటున్నారు మాజీ ఎంపీ హర్షకుమార్. హర్షకుమార్ ఆరోపణలపై ఇప్పటికే ఓసారి ఏపీ పోలీసులు వివరణ కోరారు. ఆయన ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలన్నారు. సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చాక ఆందోళన చేస్తున్న చాలామంది వెనక్కు తగ్గారు. కానీ హర్ష కుమార్ మాత్రం ఆ సీసీ టీవీ ఫుటేజీలు అన్నీ ఫేక్ అని అన్నారు. కావాలనే ఈ కేసుని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.అయితే ప్రవీణ్ భార్య, ఆయన సోదరుడు మాత్రం ఈ కేసు విషయంలో బయట వ్యక్తుల ఇన్వెస్టిగేషన్ ఇక ఆపేయాలని సూచించారు. ప్రవీణ్ మరణాన్ని కొందరు తమ సొంత ప్రయోజనాలకోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి పనులు ఆపేయాలని కోరారు.ఇప్పటి వరకు విడుదలైన సీసీ టీవీ ఫుటేజీలన్నిటిలో ప్రవీణ్ కుమార్ మాస్క్ తోనే ఉన్నారు. ఆయన్ను చూసిన వారు కూడా మాస్క్ ఉండగా చూశారు కానీ, మాస్క్ లేకుండా ఆయన ముమ్మాటికీ ప్రవీణే అని చెప్పేవారు లేరు. పోనీ వైన్ షాప్ లో ఉన్న వీడియోలు ఫేక్ అనుకుందాం. కానీ ఆయన లారీని ఢీకొని కిందపడిపోయిన వీడియోని ఎవరూ రీక్రియేట్ చేయలేరు కదా. అలా చేస్తే వారి ప్రాణాలకే ముప్పు కదా. సో ఆ వీడియోలను మార్ఫింగ్ అని అంత తేలిగ్గా కొట్టిపారేయలేం. ఈ సంఘటనపై మరోసారి ఏపీ పోలీసులు క్లారిటీ ఇచ్చే వరకు ఈ వాద ప్రతివాదాలు జరుగుతూనే ఉంటాయి.

కోదాడలో 650, బెజవాడలో 872, ఏలూరులో 350 ఫోన్ పే

పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసులో పోలీసులు చిక్కుముడులు విప్పుతున్నారు. ఈ కేసులో పక్కా సాక్ష్యాలతోనే మీడియా ముందుకు వస్తున్న ఏపీ పోలీసులు.. అతను హైదరాబాద్ నుంచి బయల్దేరిన దగ్గరి నుంచి మరణించే వరకు ఎక్కడెక్కడ ఆగాడు అనే విషయాలు అన్నిటికి సమాధానాలను సీసీ కెమెరా ఫూటేజ్ తో చెప్పేస్తున్నారు. విజయవాడలో ప్రవీణ్ 4 గంటల సేపు ఆగిన విషయాన్ని బయటపెట్టిన పోలీసులు.. అతను ఎక్కడ ఉన్నాడు అనే విషయాలను ఫోటోలు, వీడియోలతో సహా చూపించారు.రాజమహేంద్రవరం చేరుకోవడానికి ముందు ప్రవీణ్ విజయవాడలో ఆగాడని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ వెల్లడించిన తర్వాత.. దానిపై పోలీసులు సాంకేతిక ఆధారాలను బయటకు తీసే ప్రయత్నం చేసారు. సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా ప్రవీణ్ ప్రతి కదలికను పోలీసులు బయటపెట్టారు. విజయవాడ, రాజమహేంద్రవరం పోలీసులు మొత్తం 300 కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు.అతను విజయవాడలో మద్యం కొన్నాడు అని గుర్తించారు. అంతకంటే ముందే కోదాడలో మద్యం కొన్నట్టు తేల్చేసారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరాడు. అదేరోజు మధ్యాహ్నం సమయంలో కోదాడలోని మద్యం దుకాణంలో రూ.650తో మద్యం సీసా కొనుగోలు చేసి, ఫోన్‌పే ద్వారా చెల్లించాడు అని సాక్ష్యాలను సేకరించారు. ఇక ఏపీలోకి అడుగు పెట్టడానికంటే ముందే అతను మద్యం తాగినట్టు గుర్తించారు. ఆయన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల-పరిటాల మధ్య అదుపుతప్పి పడిపోవడంతో బుల్లెట్ హెడ్‌లైట్ పగిలింది. అలాగే బండికి ఉన్న బంపర్ కూడా వంగింది. ప్రవీణ్ చేతులకు కూడా గాయాలయ్యా యి.ఆ తర్వాత విజయవాడ రూరల్ గొల్లపూడిలో పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయిన్చుకున్నాడు. అప్పటికే అతను మాట్లాడలేని పరిస్థితిలో.. ఉండి అక్కడి సిబ్బందికి సైగలు చేసాడు. ఈ విషయాన్ని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. అతను 8 వేళ్ళు చూపించగా? రూ.800కు పోయమంటారా అని సిబ్బంది మళ్లీ అడగగా.. కాదు అని తల ఊపాడు. ఎనిమిది లీటర్లు పోయమంటారా అంటే అడిగితే అవునని సంకేతం ఇస్తూ తల పైకి, కిందకు ఊపారట. దీనికి సంబంధించిన డబ్బులను కూడా అతను రూ.872 ఫోన్ పే చేశాడు.అక్కడికి వచ్చే సమయానికే అతని చేతులకు గాయాలు ఉన్నాయని.. బుల్లెట్ హెడ్‌లైడ్ ఊడిపోయి ఉందని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. పెట్రోల్ బంకు సీసీ కెమెరాల ఫుటేజీని పెట్రోల్ బంక్ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకుని విచారించారు. ఆ తర్వాత ఆయన జాతీయ రహదారిపై దుర్గగుడి ఫ్లై ఓవర్, రాజీవ్‌గాంధీ పార్కు, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ మీదుగా బెంజిసర్కిల్ రెండో ఫ్లైఓవర్ ఎక్కి మహానాడు జంక్షన్‌కు చేరుకున్నాడు ప్రవీణ్. ఆ మార్గంలోని అన్ని సీసీ కెమెరాల్లో ప్రవీణ్ బుల్లెట్‌పై వెళ్తున్న దృశ్యాలు పోలీసులకు కనిపించాయి. మహానాడు కూడలి దాటాక రామవరప్పాడు రింగ్ వస్తుంది.ఇక్కడ సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులకు ప్రవీణ్ కనిపించలేదు. దీనితో ఈ సమయంలో ఏదో జరిగిందని అనుమానించిన పోలీసులు.. రామవరప్పాడు రింగ్‌కు పది మీటర్ల దూరంలోనే వోక్స్ వ్యాగన్ షోరూమ్‌కు ఎదురుగా జాతీయ రహదారిపై బుల్లెట్‌పై నుంచి ఆయన పడిపోగా అక్కడ ఉన్న ఆటో డ్రైవర్లు అతడిని గుర్తించి అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావుకు విషయం చెప్పగా.. ఆయన అక్కడికి చేరుకొని.. పక్కన ఉన్న రెయిలింగ్ వద్ద కూర్చోబెట్టారు. ఆ తర్వాత పాస్టర్‌ను ఎస్ఐ నెమ్మదిగా నడిపించుకుంటూ వచ్చారు.బుల్లెట్‌ను ఆటోడ్రైవర్లు తోసుకుంటూ రింగ్ వద్ద ఉన్న ట్రాఫిక్ బూత్ దగ్గరకు తీసుకోవచ్చి.. ముఖం కడుక్కోవడానికి ఆయనకు ట్రాఫిక్ ఎస్ఐ నీళ్లు ఇవ్వగా.. ఆ తర్వాత బూత్ ఎదురుగా ఉన్న గడ్డిలో రాత్రి 8.20 గంటల వరకు పాస్టర్ నిద్రపోయాడు. ఆ తర్వాత మద్యం మత్తులో వాహనం నడపడం నేరమని ఎస్ఐ కౌన్సెలింగ్ ఇవ్వగా.. తర్వాత ఇన్నోటెల్ హోటల్ పక్కన ఉన్న టీస్టాల్ వద్దకు తీసుకెళ్లి టీ తాగించారు. టీ తాగిన తర్వాత ప్రవీణ్ బుల్లెట్‌పై ఏలూరు వైపు బయల్దేరి వెళ్ళగా.. ట్రాఫిక్ ఎస్ఐ వద్దని వారించినా ఆయన ఆగలేదు.అతను ట్రాఫిక్ ఎస్ఐతో కలిసి టీ తాగడానికి వెళ్లడం, తిరిగి ట్రాఫిక్ బూత్ వద్దకు వచ్చిన దృశ్యాలు ఇన్నోటెల్ హోటల్ సీసీ కెమెరాల్లో రికార్డు కాగా వాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇక ఆ తర్వాత టోల్‌గేట్లు దాటుకుని ఏలూరు చేరుకున్నాక అక్కడ టానిక్ వైన్స్‌లో మద్యం కొని, రూ.350 ఫోన్‌పే చేసినట్టు గుర్తించారు. అక్కడి వీడియోలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక ప్రయాణానికి పక్కా ఏర్పాట్లతోనే అతను బయల్దేరాడు. తలకు జావా కంపెనీ హెల్మెట్, కాళ్లకు తెలుపు రంగు బూట్లు, బుల్లెట్‌కు వెనుక ఒక బ్యాగ్ పెట్టుకుని బయల్దేరాడు.విజయవాడ వచ్చే వరకు చాలా చోట్ల ఆగినా సరే హెల్మెట్ తీయలేదు. రామవరప్పాడు రింగ్ సమీపంలో పడిన సమయంలో.. అతను ఎవరు అనేది ట్రాఫిక్ పోలీసులకు తెలియదు. బుల్లెట్ హెడ్‌లైట్ పగిలిపోయి వైరుతో వేలాడుతూ ఉండడం, సేఫ్టీ రాడ్లు వంగిపోవడం, చేతులకు కొట్టుపోయినట్టుగా గాయాలు ఉండటం, హెల్మెట్‌కు సొట్ట పడటంతో వీడియోలు, ఫొటోలు తీసారు. హెల్మెట్ అవగాహన కోసమే తాను ఫోటోలు తీసాను అని ఎస్సై వివరించారు.

సీసీ కెమెరాలు చూపించిన సమయాలు ఒకసారి చూస్తే..

24వ తేదీ సాయంత్రం 4.45 గంటలకు ప్రవీణ్ గొల్లపూడిలో పెట్రోలు బంక్‌కు చేరుకున్నారు.

5.13 గంటలకు మహానాడు కూడలిలో జాతీయ రహదారిపై సీసీ కెమెరాలో కనిపించారు.

5.30 గంటలకు పోలీసులు రామవరప్పాడు రింగ్ వద్ద ట్రాఫిక్ బూత్ వద్దకు తీసుకొచ్చారు.

5.30- 8.20 గంటల వరకు బూత్ ఎదురుగా గడ్డిలో నిద్రపోయారు.

రాత్రి 8.47 గంటలకు రామవరప్పాడు రింగ్ నుంచి ఏలూరు వైపు వెళ్లారు.

## పార్టీకి తలనొప్పిగా మారిన కొలికపూడి

విజయవాడ, ఏప్రిల్ 4, టీవీ డిబేట్లు చూసి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే ఇలాగే ఉంటుంది. టీవీల్లో ఊకదంపుడు ప్రసంగాలు, సవాళ్లు చూసి ఇంతకంటే పోటుగాడు దొరకడు అనుకోని కొలికిపూడి శ్రీనివాసరావుకి కృష్ణాజిల్లా తిరువూరు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారు చంద్రబాబు. అదే కొలికపూడి తిరువూరులో అందరినీ కెలికి కెలికి వదిలి పెడుతున్నాడు. కూటమి గెలిచిన 164 నియోజకవర్గాల్లో ఎక్కడ ఇలాంటి తలకుమాసిన వ్యవహారాలు చంద్రబాబుకు ఎదురు కాలేదు. ఒక్క తిరువూరు పేరు చెప్తే మాత్రం పార్టీలో అందరూ అమృతాంజనం బాటిల్స్ అందుకుంటున్నారు. అలా చెలరేగిపోయి సీఎం దగ్గర్నుంచి అందరికీ తలనొప్పిగా మారిపోయాడు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.చెప్పింది చేయకపోతే?. రాజీనామా చేసి పారేస్తా ఏదో ఒకటి తేల్చుకొని చెప్పండి అంటూ 40 ఇయర్స్ చంద్రబాబుకే డెడ్ లైన్ ఇచ్చిన ఏకైక ఎమ్మెల్యే కొలిక పూడి. చివరికి విసిగిపోయిఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారంలో చంద్రబాబు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్టు తెలుస్తోంది ప్రతిసారి తిరువూరులో పార్టీకి సంబంధించి తలెత్తే వివాదానికి ఎమ్మెల్యే ప్రధాన కారణం కావడంతో సీఎం చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. ఇప్పటికే రెండు మూడుసార్లు ఎమ్మెల్యే తీరు మారుతుందని ఎదురుచూసినా ఎమ్మెల్యే తీరు మారకపోగా మరింత వివాదాస్పదంగా వ్యవహరించటంతో చంద్రబాబు సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇకపై ఆయన విషయంలో వేచి చూసే ధోరణిలో ఉండకూడదనే నిర్ణయానికి అధిష్టానం వచ్చినట్టుగా పార్టీ వర్గాల మాట.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ విషయంలో పార్టీ అధిష్టానం ఇక ఉపేక్షించకూడదని నిర్ణయానికి వచ్చినట్టుగా తెలుస్తోంది నియోజక వర్గం లో పార్టీ నేత మాజీ ఏఎంసీ చైర్మన్ రమేష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే 48 గంటల్లోగా రాజీనామా చేస్తానని కొలికపూడి అల్టిమేటం జారీ చేయడం రాజకీయ చర్చకు దారితీసింది దీనితోపాటు కులానికి ఒక న్యాయం పార్టీ చేయటం ఏంటనీ బహిరంగంగానే కోలిక పూడి చేసిన విమర్శలు పార్టీ అధిష్టానానికి ఆగ్రహం తెప్పించాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎమ్మెల్యే బహిరంగంగా మాట్లాడటం, పార్టీ అధిష్టానానికి డెడ్లైన్ పెట్టడం, పార్టీపై నేరుగా విమర్శలు చేయడం అధిష్టాన సీరియస్ గా తీసుకుంది.ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి కూడా కొలకపూడి శ్రీనివాస్ వల్ల పార్టీ క్యాడర్ ఇబ్బందులు పడటంతో పాటు పార్టీ నాయకత్వం కూడా పలు విధాలుగా ఇబ్బంది పడుతుందని విషయాన్ని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకెళ్లారు ఇప్పటికే పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు ఆయన వల్ల జరిగిన వివాదాస్పద ఘటనలు పార్టీకి జరిగిన డ్యామేజ్ అన్ని అంశాల పైన పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఎంపీ కేసీనేని చిన్ని అబ్జర్వర్లతో కూడిన కమిటీ చంద్రబాబుకి పరిస్తితి వివరించింది.

పార్టీని గెలిపించిన కార్యకర్తల మనోభావాలకు అనుకూలంగా పనిచేయాల్సి ఉందని సభ్యులతో సీఎం అన్నారు. పార్టీ క్యాడర్, కమిటీ సభ్యుల నుండి వచ్చిన ఫిర్యాదులు అన్నిటిని పరిశీలించి కొలికపూడి విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ఆలోచనలో అధినేత చంద్రబాబు ఉన్నట్టుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.తిరువూరు నియోజకవర్గానికి చెందిన నేతలు పెద్ద ఎత్తున రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావును కలిసి కోలికపూడి శ్రీనివాస్ వల్ల తాము నియోజకవర్గంలో పడుతున్న ఇబ్బందులను వివరించారు ఆయనకి ప్రత్యామ్నాయంగా నియోజకవర్గంలో ఇన్చార్జిని ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే టిడిపి శ్రేణులను కేడర్ను పట్టించుకోవడంలేదని వైసిపి నాయకులతో కలిసి పని చేస్తున్నారని కులాల వారీగా క్యాడర్ను విభజించి తమ మధ్య వైషమ్యలు ల్యాలు సృష్టిస్తున్నారని కొలికపూడిపై ఫిర్యాదు చేశారు అధిష్టానం తరపున నియోజకవర్గంలో ఒక సమన్వయ కమిటీని కేడర్ కోసం ఏర్పాటు చేయటం పరిశీలించాలని రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాస్ ను కోరారు.

తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులు తాను తెప్పించుకున్న నివేదిక అంశాలు అన్నిటిని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి తదుపరి నిర్ణయం తీసుకుంటామని పల్లా పార్టీ క్యాడర్కు హామీ ఇచ్చారు దీంతో కొలుకుపూడి శ్రీనివాస్ కు గట్టి వార్నింగ్ ఇవ్వటానికి అధిష్టానం సిద్ధమవుతున్నట్టుగా పార్టీ వర్గాల నుంచి ప్రచారం జరుగుతుంది.లేదా కొలికపోటుకు ప్రత్యామ్నాయంగా ఏమన్నా తిరువూరులో పార్టీ క్యాడర్ కోసం చర్యలు చేపట్టే అవకాశాలు ఉంటాయా అనేది కూడా చర్చ జరుగుతుంది.

## సెకండ్ క్యాడర్ పైనే దృష్టంతా..

ఏలూరు, ఏప్రిల్ 4, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు ఇప్పుడు అసలు నాయకులకంటే కొసరు నాయకులే కీలకంగా మారినట్లు కనిపిస్తుంది. పెద్ద పెద్ద నేతలు పార్టీ ఓటమి పాలయిన నాటి నుంచి రోడ్డు మీదకు రావడానికి భయపడుతున్నారు. జగన్ హయాంలో మంత్రి పదవులను పొందిన వారు సయితం పార్టీ ఓడిపోయిన తర్వాత మాత్రం అందుబాటులో లేకుండా పోయారు. గత ఎన్నికల్లోనూ టిక్కెట్లు పొందిన వారిలో కొందరు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. మిగిలిన వారంతా మౌనంగానే ఉంటున్నారు. సీనియర్ నేతలు అని భావించిన వారు సయితం పార్టీ కోసం ముందుకు రాకపోవడంతో వైసీపీ పని ఇక అయిపోయినట్లేనని అందరూ అనుకుంటున్న సమయం వచ్చేసింది. అయితే ఇదే సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ద్వితీయ శ్రేణి నేతలు బలంగా నిలబడి పదవులను సాధించుకోవడంతో తిరిగి ఫ్యాన్ పార్టీ రైజ్ అవుతుందన్న అంచనాలు వినపడుతున్నాయి. దీంతో పాటు తాము మరోసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా ఈ సారి క్యాడర్ కు పూర్తి బాధ్యతలతో పాటు పదవులను కట్టబెడతానని జగన్ ఇస్తున్న హామీలు వర్క్ అవుట్ అవుతున్నట్లే కనపడుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ క్యాడర్ లో కొంత అసంతృప్తి అయితే నెలకొంది. అధికారంలో ఉన్ననాళ్లు తమను పట్టించుకోకపోవడంతో పాటు ఎమ్మెల్యేలు కూడా పవర్ లో ఉన్నప్పుడు క్యాడర్ ను పూర్తిగా విస్మరించడంతో ఐదేళ్ల పాటు జెండా కూడా పట్టుకోలేదు. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వాలంటీర్లకే ప్రాధాన్యత ఇచ్చిన జగన్ క్యాడర్ ను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వీర్యం చేశారు. పోలింగ్ కేంద్రాలకు తీసుకు వచ్చి పార్టీకి అనుకూలంగా ఓటు వేయించడంలో కీలక పాత్ర పోషించే క్యాడర్ తో జనానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. అందుకే గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద క్యాడర్ నిలబడలేదు. వాలంటీర్లను నమ్ముకున్న జగన్ నిలువునా మునిగిపోయారు. ఓటమి తర్వాత విషయం అర్థం కావడంతో జగన్ నష్ట నివారణ చర్యలుచేపట్టారు. తనకు కార్యకర్తలు ముఖ్యమని చెబుతూ ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా వారికి ప్రయారిటీ ఇస్తామని చెబుతూ కొంత వరకూ గాడిలో పెట్టగలిగారు. ప్రస్తుతం నేతలకంటే క్యాడర్ రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నారుక్యాడర్ బయటకు వస్తుండటంతో నేతలు కూడా ఇక ఇళ్లు వదిలి బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. జగన్ కూడా త్వరలోనే జిల్లాలు, నియోజకవర్గాల వారీగా ముఖ్యమైన కార్యకర్తలతో సమావేశం జరిపి వారి ఫీడ్ బ్యాక్ మేరకు వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం కనిపిస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జగన్ అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను తిరిగి తీసుకు వచ్చినా కార్యకర్తల విషయంలో మాత్రం ఈసారి నిర్లక్ష్యం చేయకూడదని నిర్ణయించుకున్నారు. క్యాడర్ ఎంత అవసరమో ఇప్పుడు జగన్ కు తెలిసి వచ్చింది. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కనపడని క్యాడర్ దిగిన తర్వాత మాత్రం వారే దిక్కయినట్లు కనిపిస్తుంది.

## 217 చ.కి.మీల విస్తీర్ణంలో అమరావతి నిర్మాణం?

అమరావతి, ఏప్రిల్ 4, ఏపీ రాజధాని అమరావతి పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం బాసటగా నిలవడంతో నిధుల సమీకరణ ఇప్పటికే కొలిక్కి వచ్చింది. ఏప్రిల్ మూడో వారం లోపు రాజధాని నిర్మాణ పనుల్ని ప్రధానమంత్రి చేతులమీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఎపి సిఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ 217 చ.కి.మీల విస్తీర్ణంతో అమరావతి ప్రజా రాజధానిని నిర్మించేందుకు ఈప్రభుత్వం తిరిగి శరవేగంగా అడుగులు వేస్తోందని చెప్పారు.

దానిలో భాగంగానే అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్సు,పలు ట్రంక్ రోడ్ల నిర్మాణం,ఇతర నిర్మాణాలు,సౌకర్యాల కల్పనకు సంబంధించిన పనులకు పెద్దఎత్తున నిధులు సమీకరించి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచినట్టు వివరించారు. ఈనెలలోనే ప్రధానమంత్రి సుమారు లక్ష కోట్ల రూ.ల పనుల పున:ప్రారంభం, పనులు శంఖుస్థాపనలు,ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారని వివరించారు.ఇంకా పలు అంశాలకు సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్నచర్యలను సింగపూర్ ప్రతినిధి బృందం దృష్టికి తెచ్చారు.ప్రధాని పర్యటనపై సిఎస్ విజయానంద్ సమీక్షించారు.రాజధాని నిర్మాణ పనులను పున:ప్రారంభించడంతో పాటు ఇతర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన,ప్రారంభోత్సవాలకు ఈనెలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి అమరావతికి రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రాథమిక సమీక్ష నిర్వహించారు.అమరావతిలో ప్రధాని పర్యటన ఖరారు కావాల్సి ఉంది. ఈలోగా సంబంధిత శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లపై ఇప్పటి నుండే పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని సిఎస్ అధికారులను ఆదేశించారు.ఇటీవల పి-4 కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రాంతంలోనే ప్రధాని పర్యటన కార్యక్రమం ఉండే విధంగా ఆప్రాంతాన్ని 50 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో చదును చేయడంతో పాటు తగిన పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేయాల్సి ఉందని ఆదిశగా ఇప్పటి నుండే తగిన కసరత్తు మొదలు పెట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ సూచించారు.డీజీపీ, సిఆర్డిఏ అధికారులు,గుంటూరు జిల్లా కలక్టర్, ఎస్పీ,వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీర పాండియన్ తదితర అధికారులు వెంటనే ఆప్రాంతాన్ని సందర్శించి ఒక సమగ్ర నివేదికను సిద్దం చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.గతంలో రాష్ట్రంలో ప్రధానమంత్రి పర్యటనలో చురుగ్గా పనిచేసిన అధికారుల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించేందుకు ఆయా అధికారుల జాబితాను సిద్ధం చేయాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు.ప్రస్తుత వేసవి దృష్ట్యా కార్యక్రమానికి వచ్చే వివిఐపి, విఐపిలు,ప్రజలు తదితరులు అందరికీ తగిన పూర్తి వసతులు కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాల్సి ఉందని చెప్పారు.

ప్రధాని పర్యటన ఖరారు కాగానే పూర్తి స్థాయిలో మరొక సారి శాఖల వారీ ఏర్పాట్లపై సమీక్షిస్తామని, ఈలోగా తగిన ప్రాథమిక కసరత్తు ప్రారంభించాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించి గతంలో మాదిరి గానే సింగపూర్ ప్రభుత్వం ఏపీ ప్రభుత్వానికి పూర్తి సహాయ సహకారాలను అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ విజ్ఞప్తి చేశారు.2014-2019లో అమరావతి ప్రజా రాజధాని నిర్మాణానికి సింగపూర్ ప్రభుత్వం ఒక కీలక భాగస్వామిగా ఉందని అదే స్థితిని ప్రస్తుతం కూడా కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈప్రభుత్వం తిరిగి అధికారానికి వచ్చిన రోజు నుండే అమరావతి రాజధాని నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఇప్పటికే అమరావతి రాజధానికి సంబంధించి కేంద్ర నిధులతో పాటు ప్రపంచ బ్యాంకు,హడ్ కో,ఎడిబి వంటి సంస్థలతో పెద్దఎత్తున నిధులు టైఅప్ చేసిందని నిధులకు ఎలాంటి సమస్య లేదని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి అమరావతి రాజధాని నిర్మణ పనులను పున:ప్రారంభించేందుకు రానున్నారని సిఎస్ తెలిపారు.కావున గతంలో మాదిరే సింగపూర్ ప్రభుత్వం పూర్తిగా సహకరించేందుకు కృషి చేయాలని అన్నారు.

గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులతో సమావేశం ఉన్నందున అన్ని అంశాలపై మరింత స్పష్టత వస్తుందని సిఎస్ విజయానంద్ చెప్పారు.రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ మాట్లాడుతూ అమరావతి రాజధానిని శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని చెప్పారు.అమరావతి మాస్టర్ ప్రణాళికను గతంలోనే సిద్ధం చేయడం జరిగిందని గుర్తు చేశారు. అమరావతి రాజధానిని ప్రపంచంలోనే ఒక ఉత్తమ సస్టెయినబుల్ అండ్ అత్యంత లివబుల్ సిటీగా నిర్మించేందుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిపారు.

## బాబు జగ్జీవన్రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈ నెల 5వ తేదీ ఉదయం 9.30 గంటలకు నిర్వహించనున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజాప్రతి నిధులు, సంఘాల నాయకులు,పుర ప్రముఖులు,అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# పక్కా ప్లాన్ తో సీబీఎన్

విజయవాడ, ఏప్రిల్ 4, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం సహకారం అవసరం. అందుకే గతంలో ఎన్డీఏతో విభేదించి అనేక సార్లు బయటకు వచ్చినప్పటికీ ఈ సారి మాత్రం అలాంటి సాహసానికి దిగే అవకాశాలు కనిపించడం లేదు. రాష్ట్రం ఎటు చూసినా ఇబ్బందుల్లో ఉంది. ఇటు రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు పోలవరం నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండటం చంద్రబాబు ప్రధాన లక్ష్యం. ఈ రెండు అంశాలు ఒడ్డున పడాలంటే కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అవసరం. అవసరమైన నిధులతో పాటు రుణాలు కూడా పొందేందుకు కేంద్రం నుంచి సహకారం లభిస్తే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరవచ్చున్నది చంద్రబాబు ఆలోచన. అందుకే కేంద్ర ప్రభుత్వానికి తమతో ఉన్న అవసరాల కంటే తనకు కేంద్రంతో అవసరాలు ఎక్కువని చంద్రబాబు నాయుడుకు తెలియంది కాదు. అందుకే వీలయినంత త్వరగా రాజధాని అమరావతి పనులను ప్రారంభించాలని, అందులోనూ ప్రధాని మోదీ చేత శంకుస్థాపనలు చేయించాలని నిర్ణయించారు. ఇప్పటికే రాజధాని అమరావతి నిర్మాణ పనుల కోసం ప్రపంచ బ్యాంకు నుంచి పదిహేను వేల కోట్ల రూపాయలు, హడ్కో నుంచి పదకొండు వేల కోట్ల రూపాయల నిధులు దాదాపుగా మంజూరయ్యాయి. వీటితో మొదటి దశ పనులను ప్రారంభించేందుకు సిద్ధమవుతుంది చంద్రబాబు సర్కార్. మూడేళ్లలో మొదటి దశ పనులు పూర్తి చేయగలిగితే ఎనభై శాతం అమరావతి విషయంలో విజయం సాధించినట్లేనని చంద్రబాబు భావిస్తున్నారు. ఒకసారి అమరావతి అభివృద్ధి పరంగా ముందుకు వెళితే మిగిలిపోయిన భూములను విక్రయించి రాజధాని అమరావతి కోసం చేసిన రుణాలను సులువుగా తీర్చడమే కాకుండా అధిక ఆదాయాన్ని కూడా పొందవచ్చు. దీని ద్వారా సంపదను పెంచుకోవచ్చని భావిస్తున్నారు. అప్పుడు తాము ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి వీలవుతుంది. అదే చంద్రబాబు అసలు ప్లాన్ గా ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే మూడేళ్లలో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చడమే కాకుండా కూటమికి మరోసారి విజయం దక్కేందుకు బాటలు వేయవచ్చని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే కేంద్రంతో సయోధ్యతతో మెలుగుతూ, అనుకున్నది రాబట్టుకుంటూ ఈ మూడేళ్ల కాలంలో కొంత అభివృద్ధి, కొన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని భావిస్తున్నారు... మరోవైపు పోలవరం పనులు పరుగులు పెట్టాలన్నా కేంద్ర ప్రభుత్వం సహకారం అవసరం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేయగలిగితే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రైతులు కూడా తమ పక్షాన నిలబడతారన్న భావనలో ఉన్నారు. అలాగే ఈరోజు జరిగే మంత్రివర్గ సమావేశంలో బనకచర్ల పథకంపై కూడా కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి ముందుకు వెళ్లాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు ఆయన ఈరోజు బనకచర్ల ప్రాజెక్టు పై మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఇలా అనేక రకాలుగా చంద్రబాబు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. పార్టీకి మరోసారి విజయం అందించేందుకు ప్రయత్నాలు చంద్రబాబు చేస్తున్నారు.

# జవహర్ నగర్ ఆదర్శనగర్ లో పోలీసులు కార్డన్ సెర్చ్



మేడ్చల్ మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, వికలాంగుల కాలనీ, ఆదర్శనగర్ కాలనీలో, సుమారు 130 మంది పోలీసు బలగాలతో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. మల్కాజ్గిరి డిసిపి, పద్మజా రెడ్డి పాల్గోన్నారు.

డిసిపి మాట్లాడుతూ... రాజ కొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు, ఈ కార్డెన్ సర్చ్ నిర్వహించడం జరిగింది. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, నివాసంగా ఇటువంటి ప్రాంతాలను ఎంచుకున్నారని అనుమానంతో తనిఖీలు చేసామని అన్నారు... చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారికి, కి, ఇండ్లను అద్దెకి ఇవ్వాలన్నా సరే, ప్రజలు ఆలోచించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎటువంటి అనుమతులు లేని 17 ద్విచక్ర వాహనాలను, మద్యం బాటిల్లను సీజ్ చేసారు. అడిషనల్ డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ ఏసిపి మహేష్, వివిధ ప్రాంతాలకు చెందిన ఏడు మంది సీఐలు, జవహర్ నగర్ పోలీసులు పాల్గొన్నారు.

# రామానాయుడు స్టూడియో స్వాధీనం...

విశాఖపట్టణం, ఏప్రిల్ 4,విశాఖ రామానాయుడు స్టూడియో భూములను రియల్ ఎస్టేట్ కు ఉపయోగించడంపై ప్రభుత్వం సీరియస్ అయింది. విశాఖలోని రామానాయుడు స్టూడియోలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు వేసి విల్లాలు కట్టాలనుకున్న 15.17 ఎకరాలల భూమిని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో వైఎస్ హయాంలో 34.44 ఎకరాలను సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం రామానాయుడు స్టూడియోకు ఏపీ ప్రభుత్వం కేటాయించింది. అయితే అందులో అంతటా స్టూడియో నిర్మించలేదు. నిబంధనల ప్రకారం ఇతర అవసరాలకు ఆ భూమిని ఉపయోగించకూడదు. వినియోగిస్తే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు. అయితే రామానాయుడు స్టూడియో యాజమాన్యం అందులోని 15.17 ఎకరాలను రియల్ ఎస్టేట్ గా మార్చి నివాస ప్రాంతాలుగా వినియోగించుకునేందుకు 2023లో గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ నుంచి అనుమతి తీసుకున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధమని టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇచ్చిన ప్రయోజనం కోసం కాకుండా ఇతర పనులకు ఉపయోగిస్తే స్వాధీనం చేసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పింది. దీంతో రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా.. రామానాయుడు స్టూడియో యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని విశాఖ కలెక్టర్ ను ఆదేశించారు. వారు ఇచ్చే వివరణ తర్వాత భూములను వెనక్కి తీసుకుంటూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉది. ఆ భూమి మొత్తాన్ని వెనక్కి తీసుకోవడంతో పాటు మిగతా స్టూడియో నిర్మించిన భూమిపైనా నియంత్రణ ఉంచాలని భావించే అవకాశం ఉంది. సినీ అవసరాలకు తప్ప దేనికి ఉపయోగించినా ఆ భూమిని మళ్లీ వెనక్కి తీసుకుంటారు. మరో వైపు విశాఖ రుషికొండ ప్యాలెస్ ను ఏం చేయాలన్నదానిపై ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోవాలని అనుకుంటోంది. ఈ అంశంపై కేబినెట్ భేటీలోనూ చర్చ జరిగినట్లుగా తెలుస్తోంది. ఆ భవనం నిరుపయోగంగా ఉంటోందని నిర్వహణ ఖర్చులు పెరిగిపోతున్నాయని చెబుతున్నారు. దీంతో చంద్రబాబునాయుడు ఆ భవనాన్ని ఎలా ఉపయోగించుకోవాలన్నదానిపై పరిశీలన చేయాల్సి ఉందన్నారు. మంత్రులు అంతా.. రుషికొండ ప్యాలెస్ ను చూసి రావాలని చంద్రబాబు సలహా ఇచ్చారు. ఎలా ఉపయోగించుకుంటే బాగుంటుందో సలహాలివ్వాలని సూచించినట్లుగా తెలుస్తోంది. టూరిజం కాటేజ్ ఉండే ప్రాంతాన్ని కూలగొట్టి విలాసవంతమైన ప్యాలెస్ ను వైసీపీ ప్రభుత్వం నిర్మించింది. స్టార్ హోటల్ అని చెప్పినప్పటికీ అందులో గట్టిగా ఐదు బిల్డింగులో ఒక్కో దానిలో మూడు, నాలుగు బెడ్ రూములు మాత్రమే ఉన్నాయి. హోటల్ గదులు కట్టినట్లుగా కట్టలేదు. కనీసం కాటేజీలు కట్టినట్లుగా కట్టలేదు. జగన్ మోహన్ రెడ్డి తాను మళ్లీ అధికారంలోకి వస్తానని విశాఖ నుంచి పరిపాలించడానికి ప్రజాధనంతో ఆ నివాసాన్ని నిర్మించుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పర్యావరణ విధ్వంసం చేసినట్లుగా ఆరోపణలూ ఉన్నాయి. ఇప్పుడు ఆ భవనాన్ని ఎలా ఉపయోగించుకోవాలన్నది ప్రభుత్వానికి కూడా సవాల్ గా మారింది.

# నాసిరకం బియ్యం సరఫరా... ప్రజల మండిపాటు

మండపేట లో ఈ నెల సరఫరా చేసిన పి డీ ఎఫ్ బియ్యం నాసిరకం గా వుందని ప్రజలు ఆరోపించారు. మండపేట 11 వ వార్డు లో ఏప్రిల్ నెల లో సరఫరా చేసిన కోటా బియ్యం కడిగితేనే నూక మాదిరి తయారు అవుతుందని అక్కడి స్థానికులు ఆరోపించారు. ఆ వార్డు కు చెందిన చంద్రు సత్యనారాయణ ఆ బియ్యాన్ని కడిగి మీడియా కు చూపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన బియ్యం ఇచ్చేవారని స్థానికులు చెబుతున్నారు. కాగా ఈ సారి కొత్త బియ్యం సరఫరా చేశారని నాణ్యత లేని బియ్యం పేదలకు సరఫరా చేశారని మండి పడుతున్నారు. బియ్యం సరఫరా వాహనం వద్దే అమ్ముకునే వారికి డబ్బులు వచ్చేస్తున్నాయని, పేదలు మధ్యతరగతి ప్రజలకు ఇదే అన్నం అని అవేదన వ్యక్తం చేశారు. బియ్యం నీటి లో కడిగిన వెంటనే నూక మాదిరి గా అవుతుంది. బియ్యం ముద్దగా ఉడుకుతుంది. దీంతో తినే అవకాశం లేకుండా పోతుందని చెబుతున్నారు. నాణ్యత పరిశించాల్సిన అధికారులు తీరు ను ప్రశ్నిస్తున్నారు. పేదల బియన్ని యదేచ్ఛగా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న పట్టించుకోవడం లేదని విమర్శలు వున్నాయి. దీనిపై పౌర సరఫరాల అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చే నెల లో అయినా నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# వక్ఫ్ సవరణలకు మోక్షం

వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ లో ఆమోదం లభించింది. సుధీర్ఘ చర్చలు, వాదనల తర్వాత కేంద్రం ప్రవేశపెట్టిన ఈ బిల్లున బుధవారం దిగువసభ ఆమోదించగా ఎగువ సభ గురువారం ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. రాజ్యసభలో ఈ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశ పెట్టి చర్చ ప్రారంభించారు. కొందరు విపక్ష ఎంపీలు బిల్లుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి సభకు వచ్చారు. అయితే.. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీసేలా నిబందనలు ఈ బిల్లులో లేవని కేంద్ర మంత్రి చెప్పారు.సంక్లిష్టతలను తొలగించి, పారదర్శకత తీసుకురావడమే ప్రభుత్వం ఉద్దేశ్యమని అన్నారు. దీంతో పాటు.. వక్ఫ్ ఆస్తులకు సాంకేతికతను ప్రవేశపెట్టి.. బోర్డు పనితీరు మెరుగుపరుస్తామని చెప్పారు. అసలు ఈ బిల్లుకు, మతానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు కిరణ్ రిజూజు. 2004లో 4.9 లక్షలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు ఇప్పుడు 8.72 లక్షలకు పెరిగాయని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని లక్ష్యాలను తాము నెరవేర్చడానికే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారాయన. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ కూర్పుపై వ్యక్తమవుతున్న అనుమానాలకు కూడా ఆయన సమాధానం ఇచ్చారు. ముస్లిమేతరులు ఎక్కువమంది ఉంటారనే భయం అవసరం లేదని చెప్పారు.వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకొని సమాజంలో మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి బీజేపీ ఈ బిల్లు తెచ్చిందని ఆరోపించింది. జేపీసీలో ప్రతిపక్షాలు చేసిన ఏ ఒక్క సిఫార్సును ఈ బిల్లులో ఎందుకు పెట్టలేదని నిలదీసింది కాంగ్రెస్ పార్టీ. ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చడమే ఈ బిల్లు ఉద్దేశ్యమని ఆరోపించింది. వక్ఫ్ బిల్లు ద్వారా ముస్లింలను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. దేశంలో నెలకొన్న మతసామరస్యాన్ని దెబ్బతీయవద్దని మల్లిఖార్జున్ ఖర్గే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు.వక్ఫ్ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. ఆ తర్వాత అక్కడ కూడా ఆమోదం పొందింది. దీంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించినట్టు అయింది. రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది.వక్ఫ్ సవరణ బిల్లుపై రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ముస్లింలను అణగదొక్కడం, వారి వ్యక్తిగత చట్టాలు, ఆస్తి హక్కులను ఆక్రమించుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఈ బిల్లు ముస్లింల హక్కులను కాలరాయడానికి వినియోగిస్తున్న ఆయుధంలా ఉందని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, దాని మిత్రపక్షాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. ఇప్పుడు ముస్లింలపై జరుగుతున్న దాడి భవిష్యత్‌లో ఇతర వర్గాలపై కూడా జరగొచ్చని అన్నారాయన. వక్ఫ్ ట్రిబ్యునళ్ల నుండి ముస్లిం చట్టంలో నిపుణుడిని తొలగించడం వల్ల వక్ఫ్ సంబంధిత వివాదాల పరిష్కారంపై ప్రభావం పడవచ్చనే ఆందోళన కూడా ఉంది. అలాగే, ఈ బిల్లు కనీసం ఐదు సంవత్సరాలు ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు మాత్రమే వక్ఫ్ ఇచ్చేవిధంగా పరిమితం చేస్తుంది. అలాంటి నిబంధన ఎందుకనేది మాత్రం అస్పష్టంగా ఉంది. ఈ విధానం వల్ల ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాలం ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు.. ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉన్న వారికి మధ్య వ్యత్యాసాన్ని సృష్టిస్తుందని కొందరు అంటున్నారు.ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 చెప్పే సమానత్వ హక్కును ఉల్లంఘించే అవకాశం వక్ఫ్ బోర్డ్ వద్ద మొత్తం 8.7 లక్షల స్థిర, చరాస్తులు ఉన్నాయి. వీటిలో 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. దీని మొత్తం విలువ రూ.1.2 లక్షల కోట్లు. అంత భారీ ఆస్తులున్న వక్ఫ్ బోర్డ్ విషయంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ చట్టానికి సవరణ తీసుకొస్తోంది. ఈ సవరణ విషయంలో ఇప్పుడు వివాదం నెలకొంది. సవరణ బిల్లు పార్లమెంట్ లో పాసయితే వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు వస్తాయి.ప్రస్తుతం అమలులో ఉన్న వక్ఫ్ చట్టాన్ని 1995లో రూపొందించారు.

ఆ తర్వాత ఇప్పుడు సవరణ చేపట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు -2024 పార్లమెంట్ ముందుకొచ్చింది. సవరణ బిల్లు పాసయితే ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందని ఆయా సంఘాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ప్రతిపక్షాలు కూడా ఈ బిల్లుని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.ఇస్లాం సంప్రదాయం ప్రకారం ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానాన్ని, ఇచ్చే విరాళాన్ని వక్ఫ్ గా పరిగణిస్తారు. వక్ఫ్ ఆస్తులు భగవంతుడికి చెందుతాయని వారు నమ్ముతారు. ఢిల్లీ సుల్తానులనుంచి వక్ఫ్ సంప్రదాయం మొదలైంది. ఆ తర్వాత దాన్ని కొనసాగిస్తున్నారు. వక్ఫ్ భూముల్ని.. మసీదులు, మదర్సాలు, షాదీమంజిల్ లు, అనాథ ఆశ్రమాలు, శ్మశాన వాటికలకోసం వినియోగిస్తున్నారు. అయితే వక్ఫ్ ఆస్తులు చాలా వరకు అన్యాక్రాంతం అయ్యాయనేది ప్రధాన ఆరోపణ. వక్ఫ్ బోర్డ్ సమర్థంగా వాటిని నిర్వహించలేకపోవడం వల్లే అవి అన్యాక్రాంతం అయ్యాయని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై 2006లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సచార్ కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక ప్రకారం సుమారు 58,889 వక్ఫ్ స్థలాలు ప్రస్తుతం అన్యాక్రాంతంలో ఉన్నాయి. 13వేల ఆస్తులపై కోర్టు కేసులున్నాయి. ఇక 4.35 లక్షల ఆస్తుల గురించి తగిన సమాచారమే లేదు. సో.. ఇంత నష్టం జరుగుతున్నా చూస్తూ ఊరుకోవాలా అనేది ఎన్డీఏ ప్రభుత్వం వేస్తున్న ప్రశ్న. వక్ఫ్ ఆస్తుల్ని పరిరక్షించేందుకు కొత్త చట్టం పనికొస్తుందని అంటున్నారు నేతలు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 వక్ఫ్ బోర్డ్ లు ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లోని బోర్డులు వక్ఫ్ ఆస్తులని నిర్వహిస్తుంటాయి. అయితే కొత్త చట్టం అమలులోకి వస్తే బోర్డు సభ్యుల నియామకంలో ప్రభుత్వ పాత్ర గణనీయంగా పెరుగుతుంది. ఇప్పటి వరకు సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యులందరూ ముస్లింలు ఉండేవారు. ఇకపై ఇద్దరు ముస్లిమేతరులకు సభ్యత్వం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యుల్లో ఇద్దరు ముస్లిం మహిళలు కూడా ఉండాలని ప్రభుత్వం బిల్లులో ప్రతిపాదించింది. ఈ సవరణలను ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.వక్ఫ్ వివాదాలపై ఇప్పటి వరకు వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పు అంతిమం. కానీ ఇకపై ఆ ట్రిబ్యునల్‌లో జిల్లా జడ్జితో పాటు రాష్ట్ర ప్రభుత్వం నియమించే అధికారి కూడా ఉండాలని బిల్లులో ప్రతిపాదించారు. వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పులను హైకోర్టులో సవాలు చేసే అవకాశం కూడా ఇచ్చారు. కొత్త చట్టంగా అమలులోకి వచ్చాక 6 నెలల లోపు దేశంలోని ప్రతి వక్ఫ్ ఆస్తినీ సెంట్రల్ పోర్టల్ లో విధిగా నమోదు చేయించాలి. ఇక వక్ఫ్ ఆస్తుల విషయంలో జిల్లా కలెక్టర్లకు కూడా అధికారాన్నిస్తోంది కొత్త బిల్లు.వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో ఉన్న భూములను సరిగా వినియోగించుకుంటే వాటిపై ప్రతి ఏటా 1.2 లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందనేది సచార్ కమిటీ నివేదిక చెబుతోంది. కానీ ప్రస్తుతం కేవలం ఏడాదికి 200 కోట్ల రూపాయలు మాత్రమే ఆదాయం వస్తోందట. తాజా సవరణ వల్ల ముస్లిం సమాజానికి భారీ నష్టం తప్పదని విశ్లేషకులు అంటున్నారు. అందుకే, ప్రతిపక్షలు తమ వాదనను బలంగా వినిపిస్తున్నాయి. జాతీయస్థాయిలో అన్ని పార్టీలకు షాక్ ఇచ్చింది తెలుగుదేశం. వక్ఫ్ బిల్లు సవరణ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసింది టిడిపి. మరోవైపు జెడియు సైతం తెలుగుదేశం పార్టీకి జత కలిసింది. కాంగ్రెస్ తో పాటు ఇండియా కూటమి ఆ రెండు పార్టీలపై పెంచిన ఒత్తిడి పనిచేయలేదు. పైగా తాము చేసిన పనికి సమర్థించుకున్నాయి ఆ రెండు పార్టీలు. ఈ బిల్లు సవరణ అనేది ముస్లింలకు ప్రయోజనమే తప్ప.. నష్టం కాదని కూడా వాదించాయి. దీంతో ముస్లిం ల్లో ఈ రెండు పార్టీలను దోషిగా నిలబెట్టాలన్న ప్రయత్నం విఫలమైనట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

పైగా తాము ముస్లింలకు ప్రయోజనం చేకూర్చామే తప్ప.. నష్టపరచలేదని వారు రెండు పార్టీల ఎంపీలు లోక్సభ వేదికగా ప్రకటించారు. ఒక విధంగా చెప్పాలంటే ఈ అంశం ద్వారా ఎన్డీఏ కూటమిలో చీలికలు తేవాలన్న ప్రయత్నాలకు బాగానే చెక్ చెప్పాయి తెలుగుదేశం, జెడియు.


# పవన్ ను వెంటాడుతున్న ప్రకాష్ రాజ్...



హైదరాబాద్, ఏప్రిల్ 4, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ప్రకాష్ రాజ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆది నుంచి పవన్ కళ్యాణ్ విషయంలో విభేదిస్తూ వచ్చారు ప్రకాష్ రాజ్. నిత్యం సోషల్ మీడియా వేదిక ద్వారా పవన్ కళ్యాణ్ వైఖరిని ప్రశ్నిస్తూనే ఉన్నారు ప్రకాష్ రాజ్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రకాష్ రాజ్ జాతీయ అవార్డులు, రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సమయంలో ప్రజా సమస్యల గురించి మాట్లాడిన పవన్.. అధికారంలోకి వచ్చాక వాటి గురించి పెద్దగా పట్టించుకోవడంలేదని తప్పుపట్టారు. అధికారంలో ఉండి కూడా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా టైంపాస్ పనులేంటి అంటూ నిలదీసే ప్రయత్నం చేశారు. మాటలు మార్చడానికి ఇదే సినిమా కాదని కూడా సెటైరికల్ కామెంట్స్ చేశారు ప్రకాష్ రాజ్. ఇప్పుడు అవి సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.తిరుమలలో లడ్డు వివాదం నాటి నుంచి పవన్ కళ్యాణ్ వెంటాడుతున్నారు ప్రకాష్ రాజ్. నాడు లడ్డూ వివాదంపై ప్రకాష్ రాజ్ స్ట్రాంగ్ గా రియాక్ట్ అయిన సంగతి తెలిసిందే. అయితే అది చాలా సున్నితమైన అంశమని.. భక్తుల మనోభావాలకు సంబంధించినదని అప్పట్లో చెప్పారు ప్రకాష్ రాజ్. ఇలాంటి వాటి గురించి మాట్లాడేటప్పుడు సరైన ఆధారాలతో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. నిజంగా లడ్డూ తయారీలో కల్తీ జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రకాశ్రాజ్ అప్పట్లో కోరారు. గతంలోనూ పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి ప్రకాష్ రాజ్ చాలాసార్లు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. ఇటీవల త్రి భాషా విధానంపై పవన్ మాట్లాడినప్పుడు సైతం ప్రకాష్ రాజ్ స్పందించారు.

జనసేన ఆవిర్భావ సమయంలో పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3 భాషా విధానంపై పవన్ హాట్ కామెంట్స్ చేశారు. ప్రస్తుతం కొందరు హిందీ భాషపై గగ్గోలు పెడుతున్నారు అంటూ పరోక్షంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పై విమర్శలు చేశారు పవన్. హిందీ భాషా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. దానిపై ప్రకాష్ రాజ్ స్పందించారు. మీ హిందీ భాషను మా మీద రుద్దకండి అని చెప్పడం.. ఇంకో భాషను ద్వేషించడం కాదని.. స్వాభిమానంతో తమ మాతృభాషను, తమ తల్లిని కాపాడుకోవడమేనని పవన్ కళ్యాణ్ కు ఎవరైనా చెప్పండి ప్లీజ్ అంటూ.. జస్ట్ ఆస్కింగ్ అంటూ ముగించారు ప్రకాష్ రాజ్.అప్పట్లో తిరుమల లడ్డు వివాదాన్ని జాతీయ సమస్యగా మార్చవద్దని కూడా విజ్ఞప్తి చేశారు. ప్రకాష్ రాజ్. ముందుగా దోషులను కనుగొని వారిని శిక్షించాలని సూచించారు. మీరు డిప్యూటీ సీఎం గా ఉన్న రాష్ట్రంలో ఇది జరిగింది. దయచేసి దర్యాప్తు చేయండి. దోషులను కనుగొని కఠిన చర్యలు తీసుకోండి అని ట్వీట్ చేశారు. ఇప్పుడు అదే మాదిరిగా మరోసారి విరుచుకుపడ్డారు ప్రకాష్ రాజ్. నిత్యం పవన్ కళ్యాణ్ నీడలా వెంటాడుతున్నారు. రాజకీయాన్ని వేడి పుట్టిస్తున్నారు.

# భాగ్యనగరంలో ఆఫీసు స్థలాలకు ఫుల్ డిమాండ్




హైదరాబాద్, ఏప్రిల్ 4, పారిశ్రామిక రంగాలకు కీలకమైన నగరాల్లో మన హైదరాబాద్ ఒకటి. ఇక్కడ మల్టీనేషనల్ కంపెనీలు తమ ఆఫీసులను తెరిచేందుకు మొగ్గు చూపుతున్నాయి. నైపుణ్యం గల మానవ వనరులు, మౌలిక వసతులు సరిపడా ఉండడంతో హైదరాబాద్ నగరంలో వ్యాపార విస్తరణకు కంపెనీలు మొగ్గు చూపుతున్నాయి. దీంతో భాగ్యనగరంలో ఆఫీసు స్థలాలకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ప్రతి ఏడాది లక్షల చదరపు అడుగుల కార్యాలయాల స్థలాలు లీజుకు వెళ్తున్నాయి. దేశంలోని 8 ప్రధాన నగరాల్లో జనవరి- మార్చి త్రైమాసికంలో చూస్తే ఆఫీసు స్థలాల స్థూల అద్దె ట్రాన్సాక్షన్లు 74 శాతం మేర పెరిగాయి. గత మూడు నెలల్లో 2.82 కోట్ల చదరపు అడు?ల ఆఫీసు స్థలాలు అద్దెకు వెళ్లినట్లు ప్రముఖ స్థిరాస్తి సేవల సంస్థ నైట్ ఫ్రాంక్ నివేదిక తెలిపింది.విదేశీ కంపెనీలు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి కనబరచడమే డిమాండ్ పెరిగేందుకు కారణమని నివేదిక తెలిపింది. ఈ మేరకు ఇండియా రియల్ ఎస్టేట్: ఆఫీసు అండ్ రెసిడెన్షియల్ నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. 2025 తొలి త్రైమాసికంలో దేశవ్యాప్తంగా ఆఫీసు స్థలాల మార్కెట్‌కు అసాధారణ గిరాకీ ఉన్నట్లు తెలిపింది. జీసీసీ స్థలాల లీజింగ్ కొత్త గరిష్ఠాలను తాకుతున్నట్లు పేర్కొంది. భారత్‌ను దీర్ఘకాలిక పెట్టుబడి గమ్యస్థానంగా ప్రపంచం గుర్తిస్తోందని తెలిపింది.బెంగళూరు నగరంలో ఆఫీసు స్థలాల అద్దె ట్రాన్సాక్షన్లు 3 రెట్లు పెరిగినట్లు నైట్ ఫ్రాంక్ నివేదిక తెలిపింది. గత ఏడాది జనవరి- మార్చి త్రైమాసికంలో 35 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలం అద్దెకు వెళ్లగా ఈసారి 1.27 కోట్ల చదరపు అడుగుల స్థలం అద్దెకు తీసుకున్నట్లు పేర్కొంది. ఆ తర్వాత హైదరాబాద్ మాహానగరం నిలిచిందినట్లు నివేదిక వెల్లడించింది. హైదరాబాద్‌లో గత ఏడాది 30 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలాలు అద్దెకు వెళ్లాయి. ఈసారి అది 31 శాతం వృద్ధితో 40 లక్షల చదరపు అడుగులకు చేరినట్లు నివేదిక తెలిపింది. అంటే దాదాపు 9 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలాలు అధికంగా అద్దెకు వెళ్లాయి.ఇక పుణె నగరంలో ఆఫీసు స్థలాల అద్దె లావాదేవీల్లో 91 శాతం వృద్ధి కనబడింది. 37 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలాలు అద్దెకు వెళ్లాయి. ఇక ముంబై నగరంలో 24 శాతం వృద్ధితో 35 లక్షల చదరపు అడుగులు, చెన్నై నగరంలో 56 శాతం వృద్ధితో 18 లక్షల చదరపు అడుగుల స్థలం అద్దెకు వెళ్లింది. ఢిల్లీ- ఎన్‌సీఆర్ ప్రాంతంలో గత మూడు నెలల్లో 21 లక్షల చదరపు అడుగులు, అహ్మదాబాద్‌లో 2.2 లక్షల చదరపు అడుగులు, కోల్‌కతాలో 1.6 లక్షల చదరపు అడుగుల స్థలాలు లీజుకు వెళ్లాయి

# మచ్చలేని నిస్వార్థ నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్

## -నేడు ఆయన జయంతి



బాబూ జగ్జీవన్ రామ్ ది ఐదు దశాబ్దాల రాజకీయ జీవితం.. మూడు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రి? ఎన్నికల్లో ఓటమి ఎరుగని ధీరుడు,,. దళితుల హక్కుల కోసం పోరాడిన యోధుడు? వివక్ష వ్యతిరేక పోరాటంలో అంబేద్కర్ కు సరిసమానుడు? ఆయనే బాబూ జగ్జీవన్ రామ్.

బాబూజీగా అందరూ పిలుచుకునే జగ్జీవన్ రామ్.. 1908 ఏప్రిల్ 5న బీహార్ లోని చాంద్వాలో జన్మించారు. స్కూలు స్థాయిలోనే.. దళితుగా వివక్షను ఎదుర్కొన్నారు. దీంతో.. ఐదు దశాబ్దాల రాజకీయ జీవితాన్ని దళితుల హక్కుల కోసమే అంకితం చేశారు. విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో, సామాజిక ఉద్యమాల్లో పనిచేశారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా పోరాడారు. పార్లమెంటరీ సెక్రటరీ స్థాయి నుంచి? దేశ ఉప ప్రధాని వరకు అనేక పదవులు నిర్వహించారు. మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర మంత్రివర్గంలో కొనసాగారు. అణగారిన కులాలకు ఓటు హక్కు కోసం, కనీస వేతన చట్టం అమలు కోసం ఆయన కృషి చేశారు. విద్యార్థి దశనుంచే గాంధీజీ అహింసా మార్గాన్ని ఫాలో అయ్యారు జగ్జీవన్ రామ్. 1930లో.. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారు. 27 ఏళ్ల వయసులోనే 1935 లో.. బీహార్ శాసనమండలి సభ్యుడిగా పొలిటికల్ కెరీర్ ను ప్రారంభించారు. స్వాతంత్ర్యానికి ముందు ఏర్పడిన నెహ్రూ ప్రభుత్వంలో.. యంగెస్ట్ మినిస్టర్ గా ఉన్నారు. తర్వాత తొలి కేబినెట్ లో లేబర్ మినిస్టర్ గా పనిచేశారు. 1947లొ జెనీవాలో? ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. 1971లో భారత్-పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఉన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలొ హరిత విప్లవం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ కు, ఇందిరాగాంధీకి విధేయుడిగా ఉన్నారు జగ్జీవన్ రామ్. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీని సపోర్ట్ చేశారు. 1977లొ కాంగ్రెస్ ను విడిచిపెట్టి కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీని స్థాపించారు. తర్వాత దాన్ని జనతా పార్టీలో విలీనం చేశారు. 1977 నుంచి 79 వరకు మొరార్జీ దేశాయ్ హయాంలో ఉపప్రధానిగా పనిచేశారు. తొలి దళిత ఉప ప్రధానిగా రికార్డు సృష్టించారు. 1936 నుంచి 1986 వరకు పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగి.. వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేశారు. 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేయడం కూడా ఒక రికార్డే. ఎన్ని పదవులు అలంకరించినా? ప్రధాని పీఠాన్ని ఎక్కాలన్న ఆయన కల.. కలగానే మిగిలిపోయింది. చేతికి అందినంత దగ్గరకు వచ్చి.. అంతలోనే పీఎం పోస్టు దూరమైంది. 1979లో.. లోక్ సభలో అవిశ్వాస తీర్మానంతో ప్రధాని పదవి నుంచి మొరార్జీ దేశాయ్ బలవంతంగా తప్పుకోవాల్సి వచ్చింది. ఆ సమయంలో ఉప ప్రధానిగా ఉన్న జగ్జీవన్ రామ్.. ప్రధాని అవుతారని అందరూ భావించారు. అయితే.. కొన్ని కారణాలతో చరణ్ సింగ్ ప్రైమ్ మినిస్టర్ అయ్యారు. జనతాపార్టీకి పార్లమెంటరీ పార్టీ నేతగానే జగ్జీవన్ రామ్ మిగిలిపోయారు. 78 ఏళ్ల వయసులో.. 1986 జులై 6న జగ్జీవన్ చనిపోయారు. 50 ఏళ్లకు పైగా రాజకీయ జీవితంలో.. మచ్చలేని నాయకుడుగా పేరున్న ఆయన నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం. నిర్ణయాల్లో పరిపక్వత, కష్టాల్లో మొక్కవోని ధైర్యం, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలే జగ్జీవన్ రాంను విలక్షణ నాయకుణ్ణి చేశాయి. ప్రత్యర్థులతో సైతం ఆకట్టుకోగల రాజనీతజ్ఞత, తర్కం, విషయ పరిజ్ఞానం ఆయన సొంతం. దళితులు జనజీవన స్రవంతికి దూరం కావడానికి ఇష్టపడని జగ్జీవన్ రామ్ సమానత్వం కోసం చివరి వరకు పోరాడిన యోధుడుగా చరిత్రలో నిలిచిపోయారు.

## వైభవంగా హనుమాన్ శోభ యాత్ర



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 04:** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం మ్యాదరిపేట హనుమాన్ ఆలయం నుండి ముత్యంపేట వరకు హిందూ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష స్వాములతో చేపట్టిన హనుమాన్ శోభ యాత్రలో రఘునాథ్ వెరబెల్లి పాల్గొనడం జరిగింది.ఈ శోభ యాత్రలో హనుమాన్ దీక్ష స్వాములు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో ర్యాలీగా వెళ్ళడం జరిగింది.శోభ యాత్ర అనంతరం ముత్యంపేట దుర్గ గార్డెన్ లో హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం స్వాములతో కలిసి సామూహికంగా భీక్ష స్వీకరించడం.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట దండేపల్లి మండలంలోని వివిధ గ్రామాల హనుమాన్ దీక్ష భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుప్రీం చీవాట్లతో .

# నష్టనివారణా చర్యల్లో సర్కార్

హైదరాబాద్, ఏప్రిల్ 4 కంచ గచ్చిబౌలి భూముల వివాదం కోర్టులు, ప్రతిపక్షాలు చుట్టుముట్టడంతో ప్రభుత్వం ఓ అడుగు వెనక్కి వేసింది. వివాద పరిష్కారానికి మార్గం కనుక్కునేందుకు వ్యూహరచన చేస్తోంది. అందుకే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. మంత్రులతో ఏర్పాటు చేసిన కమిటీ ఆందోళనకారులతో చర్చలు జరపనుంది. రోజు రోజుకు మరింత వివాదాస్పదమవుతున్న 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములపై కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కమిటీ ఏర్పాటు చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆందోళ వ్యక్తం చేస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు, ప్రజాసంఘాలతో సంప్రదింపులు జరపనున్నారు. ఈ వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఉదయం నుంచి గచ్చిబౌలి భూ వివాదంలో చాలా పరిణామాలు జరిగాయి. ఓవైపు ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడుతుంటే... మరో వైపు కోర్టులు వెంటాడాయి. హైకోర్టు, సుప్రీం కోర్టు రెండూ న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం తీరు, అధికారుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఉదయం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. స్పాట్‌కు వెళ్లి ఏం జరుగుతుందో తెలుసుకొని మధ్యంతర నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. మధ్యాహ్నం 3.30కల్లా పూర్తి వివరాలు అందజేయాలని సూచించింది. ఈ నివేదిక అందిన వెంటనే విచారణ ప్రారంభించింది సుప్రీంకోర్టు. ఇందులో సీఎస్‌ను ప్రతివాదిగా చేర్చింది కోర్టు. అభ్యంతరాలు ఉన్నప్పుడు అత్యవసరంగా పనులు చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీసింది. తమ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఈ ప్రశ్నలపై అఫిడవిట్ దాఖలు చేయాలని విచారణను 16కు వాయిదా వేసింది. ఇది చాలా సీరియస్ అంశంగా చెప్పిన సుప్రీంకోర్టు వచ్చే వాయిదా వరకు పనులు పూర్తిగా నిలిపివేయాలని స్పష్టం చేసింది.

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో కూడా విచారణ సాగింది. ఇప్పటికే పనులు నిలిపివేయాలని ఆదేశించిన కోర్టుదాన్ని పొడిగించింది. విచారణ ఏడుకు వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు కూడా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

విద్యార్థుల సంబరాలు

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు, హైకోర్టులో వచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. నిరసన తెలియజేస్తున్న విద్యార్థులంతా సంబరాలు చేసుకున్నారు. న్యాయస్థానాల కామెంట్స్‌తోనైనా రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించారు.సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై బీఆర్ఎస్ కూడా హర్షం వ్యక్తం చేసింది. రేవంత్ రెడ్డి దూకుడుకు కళ్లెం పడిందని కేటీఆర్, హరీష్‌రావు అభిప్రాయపడ్డారు. ఇది విద్యార్థుల విజయంగా అభివర్ణించారు. ఈ ఉద్యానికి మద్దతు ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు

ఏఐ అడవులపై సోషల్ మీడియాలో సెటైర్లు

అది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూమి అని.. దానిని రియల్ ఎస్టేట్ సంస్థలకు అమ్మేస్తారా అని ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ ఆరోపిస్తుంటే.. లేదు లేదు ఆ భూములు చదును చేసి అభివృద్ధి చేసి.. 50 వేల కోట్ల ఆదాయం వచ్చేలాగా చేస్తామని అధికార కాంగ్రెస్ చెబుతోంది. ఇప్పటికే ఈ వివాదం న్యాయస్థానాల దాకా వెళ్ళింది. గౌరవ తెలంగాణ హైకోర్టు ఇప్పటికే ఈ వివాదంపై తీర్పును రిజర్వ్ చేసినట్టు వార్తలు వస్తున్నాయి. హైకోర్టు రిజిస్ట్రార్ ఆధ్వర్యంలో పడగొట్టిన చెట్లను పరిశీలించాలని.. తమకు నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఇక హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కంచ గచ్చిబౌలి ప్రాంతంలో భూమి చదును చేసే పనులు ఆగిపోయాయి.

ఈ భూములకు సంబంధించి భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ 400 ఎకరాల భూములను ఎవరు కొనుగోలు చేసినా.. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని తిరిగి తీసుకుంటామని హెచ్చరించారు. ఇక ఇదే నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అనుకూల నెటిజన్లు సోషల్ మీడియాలో విచిత్రమైన ప్రచారానికి దిగారు.కంచ గచ్చిబౌలి భూముల విషయంలో నానా యాగీ చేస్తున్న భారత రాష్ట్ర సమితి నాయకులకు కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో కౌంటర్ ఇస్తున్నారు. హైటెక్ సిటీ ప్రాంతంలో డైనోసార్లు, ఏనుగులు, జింకలు, సింహాలు ఉన్నట్టు.. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో నాటిన మొక్కలు అవి అడవిగా మారినట్టు.. అందువల్లే హైటెక్ సిటీ ప్రాంతంలో అరుదైన జంతువులు జీవిస్తున్నట్టు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ఓ ఫోటోను రూపొందించారు. "కెసిఆర్ హయాంలో హైటెక్ సిటీలో అడవి ఏర్పడింది. ఆ అడవిలోనే జంతువులు మొత్తం జీవిస్తున్నాయి. 10 సంవత్సరాల కాలంలో విపరీతంగా మొక్కలు నాటారు కాబట్టి హైటెక్ సిటీ ప్రాంతం మొత్తం అడవిగా మారిపోయిందని" కాంగ్రెస్ నాయకులు సెటైర్లు వేస్తున్నారు. వాస్తవానికి సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు చాలా యాక్టివ్ గా ఉంటారు. కానీ ఇటీవల కాలంలో కాంగ్రెస్ నాయకులు కూడా బలం పెంచుకున్నారు. సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి నాయకులకు దీటుగా బదులిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నాయకులకు ఈ విధంగా కాంగ్రెస్ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు.

కాంగ్రెస్ నాయకులు ఆకస్మాత్తుగా ఇలాంటి ఆర్టిఫిషియల్ యుద్ధానికి దిగడంతో ఒక్కసారిగా భారత రాష్ట్ర సమితి నాయకులు డిఫెన్స్ లో పడ్డారు. అయితే వారు తదుపరి అడుగులు ఎలా వేస్తారో తెలియదు కాని.. ప్రస్తుతానికైతే కాంగ్రెస్ నాయకులు రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇమేజ్ సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తోంది.

కాంగ్రెస్ నాయకులు రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇమేజ్ లో కారు ఫోటోను కూడా జత చేయడం విశేషం.

# మల్ రెడ్డి రాజీనామా ఆఫర్



హైదరాబాద్, ఏప్రిల్ 4, తెలంగాణ కాంగ్రెస్ లో మంత్రి వర్గ విస్తరణ హీట్ కనిపిస్తోంది. హైకమాండ్ నుంచి పేర్లు రాకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. ఉగాది రోజు అనుకున్నారు. కానీ జరగలేదు. ఆ రోజు సీఎం రేవంత్.. గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అనుకున్నారు. మూడో తేదీ వచ్చినా కాంగ్రెస్ లో ఎలాంటి సందడి కనిపించడం లేదు. అయితే ఆశావహులు మాత్రం తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు. తాజాగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించారు.రెడ్డి సామాజికవర్గం అయినందున అవకాశం ఇవ్వలేకపోతే.. ఏ సామాజికవర్గానికి అవకాశం ఇస్తారో చెబితే ఆ సామాజికవర్గం నేతను తన నియోజకవర్గం ఇబ్రహీపట్నం ను?ంచి నిలబెట్టి గెలిపిస్తానని ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చే రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ కు వచ్చిన సీట్లలో ఇబ్రహీంపట్నం ఒకటి. గ్రేటర్ లో ఇంకెక్కడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేరు. ఈ సమీకరణాలతో తనకు అవకాశం వస్తుందని మల్ రెడ్డి అనుకుంటున్నారు. అయితే మొత్తం భర్తీ చేసే సీట్లలో రెడ్డి సామాజికవర్గానికి ఒకటే ఇస్తారని భావిస్తున్నారు. ఇది .. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సుదర్శన్ రెడ్డికి ఇంకా.. ఒత్తిడి ఉంటే.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఇస్తారని భావిస్తున్నారు. ఇప్పటికి నల్లగొండ నుంచి ఇద్దరు రెడ్డి సామాజికవర్గ మంత్రులు ఉన్నారు. అందులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోదరుడు కూడా ఒకరు.ఒకే జిల్లాకు మూడు రెడ్డి సామాజికవర్గ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తే .. అదీ కూడా సోదరులిద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తమ పరిస్థితి ఏమిటని ఇతర రెడ్డి సామాజికవర్గం ఎమ్యేల్యేలు అంటున్నారు. అందుకే రాజీనామా చేస్తానని మల్ రెడ్డి రంగారెడ్డి అంటున్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై 40,127ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 38 ఏండ్ల తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు. . కాంగ్రెస్ మద్దతుతో సీపీఎం అభ్యర్థి ఒక్కసారి గెలిచినప్పటికీ నేరుగా కాంగ్రెస్ నేతలు గెలుపొందలేదు. 1985లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఏజీ కృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన వరుస ఎన్నికల్లో సీపీఎం, తెలుగుదేశం, టీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు.అసాధ్యం అనుకున్న చోట భారీ విజాయన్ని సాధించి పెట్టానని అందుకే తనకు మంత్రి దవి ఇవ్వాలని మల్ రెడ్డి కోరుతున్నారు. మల్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఇబ్రహీంపట్నం నుంచి పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2014లో కాంగ్రెస్ టికెట్‌కోసం ప్రయత్నించినప్పటికీ ఆయనను మహేశ్వరం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిపారు. 2018లో కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నించగా.. టికెట్ రాకపోవటంతో 2018లో ఆయన బీఎస్పీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2023లో విజయం ఆయన సొంతమైంది

సురేఖ స్థానంలో విజయశాంతి

తెలంగాణలో క్యాబినెట్ విస్తరణలో భాగంగా కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేబినెట్ విస్తరణపై ఇప్పటికే కసరత్తు చేస్తున్న హైకమాండ్.. సీఎం రేవంత్ రెడ్డి డిప్యుటీ సీఎం భట్టిలతో చర్చలు జరిగింది. సుదీర్ఘ చర్చల తరువాత కొత్తగా నలుగురు ఎమ్మెల్యేకు మంత్రి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, విజయశాంతి, సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు, వాకిటి శ్రీహరి పేర్లను హైకమాండ్ దాదాపు ఖరారు చేసింది. ఇందులో నలుగురు వ్యక్తులకు మంత్రి పదవి, ఇద్దరు వ్యక్తులకు డిప్యుటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.ఈ లిస్ట్‌లో రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి పేర్లు మంత్రులుగా దాదాపు ఖరారయ్యాయి. ఇక ఇప్పటికే ఉన్న మంత్రి వర్గం నుంచి ఇద్దరు మంత్రులకు ఉద్వాసక కల్పించే యోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ లిస్ట్‌లో మంత్రి కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు పేర్లు ప్రముఖంగా వినిస్తున్నాయి. వీళ్లిద్దరినీ మంత్రి పదవి నుంచి తొలగించి వీళ్ల స్థానంలో కొత్త మంత్రులను నియమించబోతున్నారని టాక్. ఉగాది పూర్తైన తరువాత వీళ్లలో ఎవరెవరికి ఏ మంత్రిత్వశాఖ ఇవ్వబోతున్నారు అనేది ఫైనల్ చేయబోతోంది కాంగ్రెస్.

# తెలంగాణలో బర్డ్ ఫ్లూ కలకలం

హైదరాబాద్, ఏప్రిల్ 4, లంగాణలో బర్డ్ ఫ్లూ మళ్లీ భయపెడుతోంది. బుధవారం హైదరాబాద్ నగర శివార్లలోని ఓ ఫౌల్ట్రీ ఫారమ్ లో బర్డ్ ఫ్లూ వైరస్ నిర్ధారణ కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర కలకలం రేగింది. గత నాలుగు రోజుల క్రితం నగర శివారులోని ఓ ఫౌల్ట్రీలో వేల సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. అధికారులు చనిపోయిన కోళ్ల నుంచి శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించారు.ల్యాబ్ నుంచి వచ్చిన టెస్టు ఫలితాల్లో బర్డ్ ఫ్లూ అని నిర్ధారణ కావడంతో పౌల్ట్రీ ఫామ్స్ ను అధికారులు సీజ్ చేశారు. అందులో పనిచేస్తున్న వారందరి శాంపిల్స్ సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. బర్డ్ ఫ్లూ నిర్ధారణ నేపథ్యంలో కోళ్లతోపాటు కోడి గుడ్లను కూడా ఎవరికీ అమ్మొద్దని ఫౌల్ట్రీ యాజమానులకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు.హైదరాబాద్ నగరంలోని అధిక శాతం చికెన్ దుకాణాలకు కోళ్లు, కోడి గుడ్లు నగర శివార్లలోని, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఫౌల్ట్రీ ఫామ్ ల నుంచి సరఫరా అవుతుంటాయి. ప్రస్తుతం నగర శివార్లలోని ఫౌల్ట్రీ ఫామ్ లో బర్డ్ ఫ్లూ కలకలం రేగడంతోపాటు.. పలు ఫామ్ లలోని కోళ్లు బర్డ్ ఫ్లూ కారణంగానే మరణించినట్లు నిర్ధారణ కావడంతో నగరంలోని చికెన్ ప్రియులు ఆందోళన చెందుతున్నారు.మరోవైపు ప్రస్తుతం బర్డ్ ఫ్లూగా నిర్ధారణ అయిన అబ్దుల్లా పూర్ మెంట్ ఫౌల్ట్రీ ప్రాంతాన్ని అధికారులు రెడ్ జోన్ గా ప్రకటించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా నల్గొండ జిల్లా గుండ్రాంపల్లి, దోతిగూడెంలోని మూడు ఫౌల్ట్రీ ఫామ్స్ లో బర్డ్ ఫ్లూ సోకినట్లు అధికారులు గుర్తించారు. ఆయా ఫామ్స్ లో ఉన్న కోళ్లను అధికారులు జాగ్రత్తగా పూడ్చిపెట్టారు. ఆ ప్రాంతంలో ఐదు కిలో మీటర్లు వరకు రెడ్ జోన్ గా ప్రకటించారు.ఇదిలాఉంటే.. బాగా ఉడికించిన చికెన్, కోడిగుడ్లు తినడం వల్ల వ్యాధి సోకే అవకాశాలు ఏమాత్రం లేవని వైద్య నిపుణులు ఇప్పటికే స్పష్టం చేశారు. సాధారణంగా ఈ వైరస్ లు మనుషుల్లోకి ప్రవేశించవు. కానీ, కొన్నిసార్లు జలుబు నుంచి తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు కలిగిస్తాయి. ప్రాణాలు కోల్పోవడమూ సంభవమే. కోళ్లు ఇతర ఫౌల్ట్రీ పక్షుల వ్యర్థాలను ముట్టుకోవడం ద్వారా వ్యాధి మనుషులకు వ్యాపించే అవకాశాలు ఎక్కువ. ఒకవేళ ఈ వ్యాధి వస్తే జలుబు, జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందితోపాటు కడుపు నొప్పి, వాంతులు, అతిసారం వంటి లక్షణాలు కనిపిస్తాయి.
బర్డ్ ఫ్లూ వైరస్ సోకకుండా ఉండాలంటే.. బాగా ఉండికించిన తరువాత మాత్రమే చికెన్, గుడ్లు వంటివి తినాలి. ఉడికించని పక్షి మాంసాన్ని ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉంచడం మేలు. ఫౌల్ట్రీ రంగంలో పనిచేసేవారు వ్యక్తిగత శుభ్రత కచ్చితంగా పాటించాలి. కోళ్ల ఫారమ్ లలో పనిచేసేటప్పుడు చేతులకు కచ్చితంగా తొడుగులు వేసుకోవటం, తరచూ చేతులు శుభ్రం చేసుకోవటం, ఎన్ 95 మాస్కులు ధరించడం, పీపీఈ కిట్లు, కళ్లజోళ్లు వాడటం ద్వారా వైరస్ బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు.

# కరీంనగర్ మాస్టర్ ప్లాన్ రెడీ

కరీంనగర్, ఏప్రిల్ 4, కరీంనగర్ పట్టణంతో పాటు పరిసరాల్లో ఉన్న 62 గ్రామాల పరిధిలో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేసేందుకు శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (సుడా) రూపొందించిన మాస్టర్ ప్లాన్-2041ను అధికారులు సిద్ధం చేశారు.అమృత్ స్కీమ్ గైడ్లైన్స్, అర్బన్ డెవలప్మెంట్ ప్లాన్స్ ఫార్ములేషన్ అండ్ ఇంప్లిమెంటేషన్(యూడీపీఎఫ్) మార్గదర్శ కాలను అనుసరించి ఈ మాస్టర్ ప్లాన్ ను అభివృద్ధి చేశారు. ఇందుకు ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ కూడా మొదలుపెట్టారు. మాస్టర్ పై ఏమైనా అభ్యంతరాలుంటే 90 రోజుల్లో తెలియజేయవచ్చని ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లో సుడా చైర్మ న్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెల్లడించారు. దీనిపై స్థానికంగా పలువురు తమ అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారుప్రస్తుతం అమలులో ఉన్న సుడా మాస్టర్ ప్లాన్-2019ను అప్పటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ప్రస్తుత మాస్టర్ ప్లాన్ ప్రకారం కొత్త సరిహద్దులు నిర్ణయించారు. దీని ప్రకారం సుడా పరిధి తూర్పున తాహెర్ కొండాపూర్, ఈశాన్య మూల నుంచి మొదలై చెర్లభూత్కూర్, ముగ్దుంపూర్ చేగుర్తి. లింగాపూర్, అన్నారం, ఈదులగట్టెపల్లి గ్రామ సరిహద్దుల వెంబడి చెంజర్ల సరిహద్దు వరకు ఉంటుంది.పడమర వైపు గునుకుల కొండాపూర్ సరిహద్దు నైరుతి మూల నుంచి మొదలై ఉత్తరం దిక్కువెళ్తూ జంగపల్లి, మాదాపూర్, కాశీంపేట, పారువెల్ల, కాజీపూర్, ఒద్యారం. నాగులమాల్యాల, వెలిచాల, వెదిర, కిష్టాపూర్ సరిహద్దు వెంబడి వాయువ్య మూల వరకు మాస్టర్ బౌండరీగా నిర్ధారించారు.దక్షిణాన చెంజర్ల సరిహద్దు ఆగ్నేయ మూల నుంచి మొదలై పడమర వైపునకు వెళ్తూ మన్నెంపల్లి, నుస్తులాపూర్, కొత్తప ల్లి (పీఎన్), రేణికుంట, గునుకుల కొండాపూర్, సరిహద్దు నైరుతి మూల వరకు హద్దులుగా నిర్ణ యించారు. ఉత్తరాన కిష్టాపూర్ సరిహద్దు, దేశారాజ్ పల్లి, కోనేరుపల్లి, రుక్మాపూర్, కొలిమికుంట చాకుంట, చామనపల్లి తాహేర్ కొండాపూర్ ఈశాన్యం మూల వరకు సరిహద్దుగా ఉంది.వాణిజ్యం, మిశ్రమ, పరిశ్రమల జోన్లు కరీంనగర్లోని ప్రధాన రహదారుల వెంబడి ఉన్న ప్రాంతాన్ని వాణిజ్య అవసరాలకే వినియోగిస్తున్నప్పటికీ అవి రెసిడెన్షియల్ జోన్ పరిధిలో ఉన్నాయి.అందుకే నగరంలోని ప్రధాన రహదారులను వాణిజ్య జోన్ల పరిధిలోకి తీసుకొచ్చారు.

నివాసప్రాం తాలు, వాణిజ్య కేంద్రాలు కలిసి ఉన్న ఏరియాలను మిశ్రమజోన్లుగా ప్రతిపాదించారు. కరీంనగర్ భవిష్యత్ ఆర్థిక అభివృద్ధి కోసం స్పెషల్ ఇండ స్ట్రియల్ జోన్లను మాస్టర్ ప్లాన్ లో ప్రతిపాదించారు. 2.289 హెక్టార్లలో ఇండస్ట్రియల్ జోన్ గా నిర్ధారించారు. ఈ జోన్ పరిధిలోకి ఆసిఫ్ నగర్, ఒద్యారం, నాగులమల్యాల (కొంతభాగం), చెంజర్ల(కొంత భాగం), ఎలగందల్(కొంత భాగం), బద్దిపల్లి(కొంత భాగం) రానున్నాయి.కరీంనగర్ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ రూపొందించామని సుడా చైర్మెన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు.

సుమారు 30ఏళ్ల క్రితం నాటి మాస్టర్ ప్లాన్ అమలవుతోందని నగరం చాలా విస్తరించిన నేపద్యంలో రాబోయే అవసరాలను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందన్నారు.నగరం ఇంకా చాలా విస్తరించే అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపద్యంలో పాత సుడా పరిధి యూనిట్ గా కొత్త మాస్టర్ ప్లాన్ సిద్ధమయ్యిందని చెప్పారు. దీంతో ఒక ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి జరుగుతుందని, ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ జోన్, రెసిడెన్షియల్ జోన్, సెమి కమర్షియల్, సెమి రెసిన్షియల్ గా గుర్తించి వాటిని మాస్టర్ ప్లాన్లో పొందుపరిచామని తెలిపారు.

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, వరంగల్ తరహాలో కరీంనగర్ కు రింగు రోడ్డును ప్రతిపాదించారు. ఇది సుమారు 20 గ్రామాల సరిహద్దుల మీదుగా పోనుంది. 200 ఫీట్ల వెడల్పుతో 138 కిలో మీటర్ల పొడవైన ఔటర్ రింగ్ రోడ్ ను నిర్మిస్తారు. కరీంనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారిని కలుపుతూ ఓఆర్ఆర్ లో ఒక భాగం గనుకుల కొండాపూర్, జంగపల్లి, మాదాపూర్, ఖాసింపేట, పారువెల్ల, ఒద్యారం, నాగుల మల్యాల, కొక్కెరకుంట, వెలిచాల శివారు మీదుగా వెళ్లి కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిని కలుస్తుంది.కొత్తపల్లి పట్టణం దాటిన తర్వాత కరీంనగర్- జగిత్యాల రహదారి నుంచి కొక్కెరకుంట, జూబ్లీనగర్, ఎలబోతారం, ఇరుకుల్ల, దుర్శేడు, బొమ్మకల్ గ్రామ శివారు నుంచి మానేరు నది మీదుగా మానకొండూరు, ముంజంపల్లి పోరండ్ల, నుస్తులాపూర్ వద్ద రాజీవ్ రహదారితో కలుస్తుం ది. హైదరాబాద్ ను కలిపే కొత్తపల్లి- మనో హరాబాద్ రైల్వేలైన్ పూర్తయితే నగరం కనెక్టివిటీ మరింత విస్తారంగా మారుతుంది.

## జూన్ 2 నుంచి ఇంటర్ క్లాసులు
## క్యాలెండర్ రిలీజ్ చేసిన ఇంటర్ బోర్డు

హైదరాబాద్, ఏప్రిల్ 4, తెలంగాణలో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి జూనియర్ కాలేజీల అకడమిక్ క్యాలెండర్‌ను ఇంటర్ బోర్డు విడుదల చేసింది. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి పనిదినాలు, తరగతులు, సెలవులు, పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య కొత్త అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. దీనిప్రకారం.. వచ్చే విద్యాసంవత్సరం మొత్తం 226 పనిదినాలుగా ఇంటర్ బోర్డు నిర్ణయించింది. వేసవి సెలవుల తర్వాత జూన్ 2 నుంచి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభంకానున్నాయి. 2026 మార్చి 31 తేదీని విద్యాసంవత్సరం చివరి పనిదినంగా నిర్ణయించారు.ఇంటర్ విద్యార్థులకు ఈ ఏడాది సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 5 వరకు దసరా సెలువులు ఇవ్వనున్నారు. దసరా సెలవుల అనంతరం అక్టోబర్ 6న కాలేజీలు పునఃప్రారంభంకానున్నాయి. అదేవిధంగా.. వచ్చే ఏడాది(2026) జనవరి 11 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు.

మార్చి మొదటి వారంలో ఇంటర్ పరీక్షలు..

? జనవరి 19 నుంచి 24 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు, ఫిబ్రవరి మొదటి వారంలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అడకమిక్ క్యాలెండర్‌లో పేర్కొన్నారు. మార్చి మొదటి వారంలో ఇంటర్ వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు క్యాలెండర్‌లో పేర్కొన్నారు. ఇక 2026 మే చివరి వారంలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది.

? విద్యార్థులకు నవంబర్ 10 నుంచి 15 వరకు అర్థ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది.

వేసవి సెలవులు ఎప్పుడంటే?

విద్యాసంవత్సరంలో వేసవి సెలవులు 2026 ఏప్రిల్ 1 నుంచి మే 31 వరకు ఇవ్వనున్నట్లు క్యాలెండర్‌లో ఇంటర్ బోర్డు స్పష్టంచేసింది. వచ్చే ఏడాది జూన్ 1వ తేదీన జూనియర్ కాలేజీలు పునః ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు ప్రకటించింది.

ఇంటర్ అకడమిక్ క్యాలెండర్..

? ఇంటర్మీడియేట్ తరగతులు ప్రారంభం: 02.06.2025.

? దసరా సెలవులు: 28.09.2025 - 05.10.2025.

? అర్థ సంవత్సరం పరీక్షలు: 10.11.2025 - 15.11.2025.

? సంక్రాంతి సెలవులు: 11.01.2026 - 18.01.2026.

? ప్రీ ఫైనల్ పరీక్షలు: 19.01.2026 - 24.01.2026.

? ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు: 2026, ఫిబ్రవరి మొదటి వారంలో.

? ఇంటర్ వార్షిక పరీక్షలు: 2026 మార్చి మొదటి వారంలో

? విద్యాసంవత్సరం చివరి పనిదినం: 31.03.2026.

? వేసవి సెలవులు: 01.04.2026 - 31.05.2026.

? అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు: 2026, మే చివరి వారంలో.

? జూనియర్ కాలేజీల పునః ప్రారంభం: 01.06.2026.

## జడ్జిలు తమ ఆస్తులు బహిరంగంగా వెల్లడించాలి:సుప్రీంకోర్టు

హైదరాబాద్ న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించిన సర్వోన్నత న్యాయస్థానం కీలక చర్యలు చేపట్టింది. జడ్జీలు తమ ఆస్తులను బహిర్గతం చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఏప్రిల్ 1న జరిగిన ఫుల్ కోర్టు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవల న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వివాదం నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# ఎర్రబంగారానికి మంచి రోజులు



ఖమ్మం, ఏప్రిల్ 4, మిర్చి పంటకు సరియైన మద్దతు ధర లేక రైతులు నష్టాల పాలవుతున్నారు. సాగు సమయంలో చీడపీడలు, ప్రకృతి విపత్తుల నుంచి పంటలను కాపాడుకొని ఆశించిన దిగుబడులు సాధించినప్పటికీ పంట విక్రయించే సమయంలో ధర లేక దివాలు తీస్తున్నారు. అయితే, ఇన్నాళ్లు స్తబ్దతగా ఉన్న మిర్చీ ధరలు క్రమంగా పెరుగుతున్నాయి.ఇంటర్నేషనల్ మార్కెట్ లో కదలికల వల్ల మిర్చి యార్డులో ధరలు కొంతమేర పుంజుకుంటున్నాయి. మిర్చి రకాన్ని బట్టి క్వింటాల్ కు సగటున రూ.300 నుంచి రూ.500 వరకు ధరలు అదనంగా చెల్లించి వ్యాపారులు కొనుగోళ్లు జరుపుతున్నారు. దీంతో రైతులకు కాస్త ఊరట లభించినట్లవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్ మార్కెట్లతోపాటు ఏపీలోని గుంటూరు నుంచి విదేశాలకు మిర్చి ఎగుమతులు క్రమంగా ఊపందుకుంటున్నాయి. దీంతో మిర్చీకి డిమాండ్ కొనసాగోంది.మిర్చి ధరలు పెరగడానికి పలు కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైంది.. మన రైతులు పండించిన మిర్చి రకాలు చైనా, మలేషియా, థాయిలాండ్, వియాత్నాం, ఇండోనేషియా దేశాలకు ఎగుమతులు క్రమంగా పెరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. దీనికితోడు ఇటీవల వరకు ధరలు తక్కువగా ఉండటంతో దేశీయంగా కారంపొడి తయారీ కంపెనీలు మిర్చీ నిల్వలు పెంచుకుంటున్నాయి. దీంతో మిర్చికి డిమాండ్ ఉంటోంది. ఫలితంగా మార్కెట్లకు వచ్చిన సరుకు వచ్చినట్లే అమ్మకాలు జరుగుతున్నాయని, ఈ పరిణామాలు ఇన్నాళ్లు ధరలు లేక ఇబ్బంది పడుతున్న రైతులకు ఊరటనిచ్చే అంశమని వ్యాపారులు చెబుతున్నారు.ప్రస్తుతం తేజా రకం మిర్చి ఖమ్మం మార్కెట్ కు రోజువారీగా 19వేల నుంచి 20వేల క్వింటాళ్ల వరకు వస్తోంది. గత నెల వరకు క్వింటా రూ.11వేల నుంచి 12వేల వరకు పలికి ధరలు.. ప్రస్తుతం రూ.13వేల నుంచి రూ.13500 వరకు పలుకుతోంది. వరంగల్ మార్కెట్ కు రోజువారీగా తేజా రకం మిర్చి 6వేల క్వింటాళ్లకు పైగా వస్తుంది. రూ.13వేల వరకు క్వింటా ధర పలుకుతుంది. అదేవిధంగా వండర్ హాట్ రకం రూ. 14వేల నుంచి రూ.15,500 వరకు ధర పలుకుతుంది.

# వరంగల్ చిల్లీకి జియో గుర్తింపు

వరంగల్, ఏప్రిల్ 4, వరంగల్ చపాటా మిర్చికి జియోగ్రాఫికల్ ఐడెంటిటీ లభించింది. ఈ మేరకు భౌగోళిక గుర్తింపు సంస్థ (జియోగ్రాఫిక్ ఇండికేషన్స్ రిజిస్ట్రీ) సర్టిఫికెట్ ఇచ్చింది. దీంతో తెలంగాణ నుంచి 18వ ఉత్పత్తిగా చపాటా మిర్చి జీఐ ట్యాగ్ పొందినట్లయ్యింది. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట మిరప రైతు ఉత్పత్తిదారుల సంఘంతో పాటు మహబూబాబాద్ జిల్లా మల్యాలలోని జెన్నారెడ్డి వెంకటరెడ్డి హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త కె.భాస్కర్, శ్రీకొండా లక్ష్మన్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ సహకారంతో చపాట మిర్చికి భౌగోళిక గుర్తింపు లభించింది.2022లోనే చెన్నైలోని ఇండియన్ పేటెంట్ సంస్థకు దరఖాస్తు చేశారు. దీంతో దాదాపు మూడేళ్లకు టపాట మిర్చికి ఆ సంస్థ జీఐ ట్యాగ్ సర్టిఫికేట్ జారీ చేయగా.. ఇకపై ప్రపంచ వ్యాప్తంగా మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.చపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గిరాకీ ఉంది. చపాట మిర్చి టమాట ఎరుపు రంగులో ఉండి, తక్కువ కారంతో ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంటుంది. ఇందులో ఒలియోరెసిన్ ( మిరప నుంచి తీసే నూనే) కంటెంట్ 6.37 శాతం నుంచి 6.75 శాతం వరకు ఉండి ఘాటు తక్కువగా ఉంటుంది.ఈ ఆయిల్ ను ఇంటర్నేషనల్ ఫుడ్స్ తోపాటు ఖరీదైన స్వీట్లు, కాస్మోటిక్స్, వివిధ రకాల డ్రింక్స్, మెడిసిన్ తయారీలో దీనిని వినియోగిస్తున్నారు. దీంతోనే చైనా, యూకే, యూఎస్, జర్మనీతో పాటు ఇరత యూరోపియన్ కంట్రీల్లో మంచి డిమాండ్ ఉంది.ఈ చపాటా మిర్చి ఇదివరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నడికూడ మండలంలోనే ఎక్కువగా సాగయ్యేది. అక్కడి రైతులు సొంతంగా విత్తనాలు తయారు చేసి ఇతర ప్రాంతాల రైతులకు అందించడంతో ఉమ్మడి వరంగల్ తో పాటు కరీంనగర్ జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ పంటను సాగు చేస్తున్నారు. వాతావరణం అనుకూలంగా ఉండటం, బహిరంగ మార్కెట్ లో డిమాండ్ కూడా బాగానే ఉండటంతో రైతులు చాలావరకు చపాటా వైపు మొగ్గు చూపుతున్నారు. కాగా వరంగల్ జిల్లా దుగ్గొండ మండలంలోని తిమ్మంపేట రైతు ఉత్పత్తిదారుల సంఘంతో ఈ చపాటా మిర్చికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కినట్లయ్యింది.వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గ్రామంలో దాదాపు 300 మంది రైతులు తిమ్మంపేట మిరప రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఏర్పాటు చేసుకుని.. గ్రామంలో పండించిన మిర్చికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చారు. ఇప్పుడు జీఐ ట్యాగ్ తో చపాటా మిర్చికి మరింత డిమాండ్ పెరగనుంది. ఫలితంగా రైతులకు కూడా మరింత లబ్ధి చేకూరనుంది.ప్రస్తుతం హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో దాదాపు 20 వేల మంది రైతులు చపాటా మిర్చి 6,738 ఎకరాలకుపైగా సాగు చేస్తుండగా.. తిమ్మంపేట రైతుల కృషితో ఈ చపాటా మిర్చికి మంచి గుర్తింపు దక్కినట్లయ్యింది. దీంతో రైతులు నేరుగా వివిధ రాష్ట్రాలు, దేశాలకు పంట ఉత్పత్తిని ఎగుమతి చేసుకునే అవకాశం కలిగినట్లయ్యింది.బహిరంగ మార్కెట్ లో ప్రస్తుతం చపాటా మిర్చి ధర కిలో రూ.300 వరకు ఉంది. జీఐ ట్యాగ్ వల్ల కిలోకు రూ.450 నుంచి రూ.500 వరకు ధర లభించనుంది. అంతేగాకుండా రైతులు తమ సొంత లోగో, బ్రాండ్ ఏర్పాటు చేసుకుని ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేసే అవకాశం కలగడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# ఏపీ సచివాలయం రెండవ బ్లాక్ వద్ద అగ్నిప్రమాదం



అమరావతి ఏపీ సచివాలయం రెండవ బ్లాక్ వద్ద అగ్నిప్రమాదం సంభవించింది.రెండో బ్లాక్ లో ఉన్న బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక అంచనా . విషయం తెలిసిన వెంటనే ఫైర్ సేఫ్టీ సిబ్బందికి ఎస్పీఎఫ్ సిబ్బంది సమాచారం ఇచ్చారు. ఫైర్ సేఫ్టీ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరగడంతో ప్రమాదం తప్పింది. ప్రమాదానికి గల కారణాల పై భద్రతాధికారులు ఆరా తీస్తున్నారు.



# రోడ్డు మీద బైక్ స్టంట్ ఇద్దరిపై కేసు నమోదు

రాయచోటి మదన పల్లె రూట్లో బైక్ పై స్టంట్ చేసిన ఇద్దరి యువకులపై కేసు నమోదు అయింది. గురువారం నం సాయంత్రం రాయచోటి మదనపల్లి రూట్లో స్కూటీపై వేగంగా, నిర్లక్ష్యంగా స్టంట్ లు చేసిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని పోలీసులు వెల్లడించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని యువకులకు బండిని ఇచ్చిన యజమానిని కూడా నిందితుడిగా చేర్చారు. మైనర్లకు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాళ్లకు ఎలాంటి బైక్స్ ఇవ్వకూడదని పోలీసులు సూచించారు.

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం.

## కాంగ్రెస్ నేత దుద్దిల్ల శీను బాబు.



కమాన్ పూర్ రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలి అని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ నేత దుదిల్ల శీను బాబు అన్నారు. ఏఐసీసీ టీపీసీసీ మరియు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వివిధ గ్రామాల్లో శీను బాబు విశ్వతంగా పర్యటించారు. గురువారం రాత్రి కమాన్ పూర్ మండలం సిద్ధి పల్లె గ్రామాల లో శీను బాబు వీధిలో తిరుగుతూ విజయ్ బాబు జై భీమ్ జై సమిధన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు. అలాగే ప్రతి ఒక్కరూ జై బాబు జై భీమ్ జై సమిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ఆకుల ఓదెలు, జెమిని గౌడ్, గాండ్ల మోహన్ రాజు రెబల్, బిల్లా కృష్ణ, భద్రపు శంకర్, కుచన రవి, కోల నరసయ్య గౌడ్, చొప్పరి శేఖర్, లల్లు, ఇరుగు రాళ్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# చపాట మిర్చికి జి ఐ లభించడం గర్వించదగ్గ విషయం....



పెద్ది నర్సంపేట ఏప్రిల్ 4 చాపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయి జి ఐ సర్టిఫికెట్ రావడం గర్వించదగ్గ విషయమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నాడు.శనివారం తిమ్మంపేట చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్ సంఘం ఎఫ్ పి ఓ డైరెక్టర్లు,సభ్యులు పెద్దిని శాలువా కప్పి సన్మానించారు.అనంతరం పెద్ది మాట్లాడుతూ,చపాట మిరపకు జిఐ ట్యాగింగ్ కోసం దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో 2019 లో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు రెండేళ్ల క్రితం దరఖాస్తు చేయగా ఐ పి ఓ ఇండియన్ పేటెంట్ ఆఫీస్ తాజాగా జి ఐ సర్టిఫికెట్ ను జారీచేయడం జరిగిందన్నారు.నర్సంపేట నియోజకవర్గంలో నల్లబెల్లి,దుగ్గొండి మండలాలలో చపాటారకం మిర్చిని ప్రత్యేక పంటగా పండిస్తున్నారని తెలిపారు.మన ప్రాంతంలో పండించిన చపాట రకం మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో ప్రామాణికం కలిగినదిగా,అధిక ధర లభిస్తుందాన్నారు.గతంలో మిర్చి పంటకు నల్లి పురుగు ఇతర వ్యాధులు వచ్చినప్పుడు ముంబాయి,బెంగళూరు నుంచి సైంటిస్ట్ లను పిలిపించి నేషనల్ ల్యాబ్స్ ద్వారా పరీక్షలు చేపించడం జరిగిందని అన్నారు.2019 నుండి నర్సంపేట ప్రాంతంలో ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేసి మిర్చి రైతులు యూనిట్ గా అనేక పరిశోధన సంస్థలను సంప్రదించి నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న ఈ చపాట రకం మిర్చి కి జి ఐ గుర్తింపు లభించడం కోసం ప్రయత్నించేసామన్నారు. జి ఐ ట్యాగ్ సర్టిఫికెట్ తో ఈ రకం మిర్చి ప్రత్యేక గుర్తింపు సాధించినట్లు అయ్యిందని,తెలంగాణ నుంచి జిఐ ట్యాంక్ సాధించిన 18 ఉత్పత్తిగా చపాట వరంగల్ నర్సంపేట మిర్చి నిలిచిందన్నారు.2019 సంవత్సరంలో ఆలోచించినటువంటి ఆలోచనల ఫలితం,అప్పటి ఆలోచనలు ఇప్పుడు ఫలితాలు వచ్చాయన్నారు.అప్పటి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులను, ఇతర బ్యాంకు అధికారుల అనుభవాలను పరిశీలించిన తర్వాత సమీక్షించి ఆనాడు నర్సంపేట నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యధికంగా 89 ఎఫ్ పి ఓ లను ఏర్పారు చేశామన్నారు.పార్టీలకు అతీతంగా 24 ఎఫ్ పి ఓ లకి ప్యాడి కొనుగోలు కేంద్రాలు ప్రత్యేక జీవో ద్వారా అనుమతులు తీసుకురావడం జరిగిందని తెలిపాడు.మిర్చి ,టర్మరిక్ , వెజిటేబుల్,ప్యాడి తో పాటు ఇతర పంటల సంబంధించి ప్రత్యేక ఎఫ్ పి ఓ లు ఏర్పాటు చేసామని,దళిత రైతుల సంబందించిన,గిరిజన రైతులకు సంబంధించిన ఎఫ్ పి ఓ అనేక రకాలైన ఎఫ్ పి ఓ లు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆనాడు అన్నీ పరిశీలించి రైతులను ఈ ఎఫ్ పి ఓ సంగాల కిందికి తీసుకురావడం జరిగిందన్నారు.నర్సంపేట నియోజకవర్గం లో 32,000 మంది రైతులను 89 ఎఫ్ పి ఓ ల ద్వారా ఏకం చేసామన్నారు.అందులో నకిలీ పురుగు మందులు ,బెడద లేకుండా,వాళ్ళే బిజినెస్ నిర్వహించుకోవడం నకిలీ విత్తనాల బెడద లేకుండా,వారే విత్తనాల వ్యాపారం చేసుకోవడం,విత్తనాలు తయారు చేయడం జరుగుతుందని తెలిపాడు.2 ప్లాంట్లను 60 లక్షల రూపాయలతో ఉచితంగానే ప్రభుత్వ సొమ్ముతో బుధరావుపేట గ్రామంలో ఒకటి,నర్సంపేట పట్టణంలో ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అందులో ప్రత్యేకంగా మిర్చి ఎఫ్ పి ఓ తిమ్మంపేట,ప్రత్యేకంగా ఇవాళ దేశంలో నే గుర్తింపు పొందినటువంటి ఎఫ్ పి ఓ గా మన ముందు కనిపిస్తుందన్నారు.మన ప్రాంతంలో ముఖ్యంగా పూర్వపు వరంగల్ జిల్లాలో ముఖ్యంగా భూపాలపల్లి,ములుగు,మహబుబాద్ తో పాటు, వరంగల్, హన్మకొండ జిల్లాలలో కూడా ఎక్కువగా,రైతులు పండిస్తున్నారని తెలిపాడు.ప్రత్యేకదృష్టి పెట్టి చపటా మిర్చికి, భౌగోళిక గుర్తింపు కోసం ఆనాడే మూడు సంవత్సరాల ఆడిటి పూర్తి చేసిన తిమ్మంపేట మిర్చి ఎఫ్ పి ఓ ద్వారా హర్టికల్చరర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల ద్వారా చెన్నైలో ఉన్నటువంటి సంస్థకు అప్లికేషన్ పెట్టించమన్నారు.దానికి సంబంధించిన అన్ని రకాల వివరాలు , సమావేశాలు, సమీక్షలు, పేపర్ వర్క్ గత మూడు సంవత్సర కృషితో జరిగిందన్నారు.ఇవాళ ఆ కృషి ఫలితాన్ని ఇచ్చిందని,చాలా సంతోషంగా, ఆనందంగా ఉందన్నారు.ఇవాళ జియాలజీలకల్ ఇండికేషన్ భౌగోళిక గుర్తింపు అనేది వరంగల్ చపాట మిర్చికి రావడం అందులో కృషి ఫలించడం చాలా సంతోషంగా ఉందని, ఆ ఎఫ్ పి ఓ కి అభినందనలు తెలియచేశాడు.దానితో పాటు ఇవాళ స్పైసిస్ బోర్డు ద్వారా మిర్చి రైతులకు హర్టికల్చరర్ ద్వారా పంటలు పండించే హర్టికల్చరర్ పంటల రైతులకి , సంబంధించి అనేక రకాల సబ్సిడీలు,హక్కులు, అనుభవాలు,శాస్త్రవేత్తల సలహాలు,సూచనలు అన్నీ అన్ని కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, సంబంధించిన మిర్చి అసోసియేషన్ ,స్పైసిస్ బోర్డు కు సంబంధించినటువంటి , సేవలను కొనియాడారు.ఈ స్థాయికి రావడానికి సంబంధించి అనేక మంది అధికారులు, సహకరించారని వారందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మంపేట మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్లు సభ్యులు, పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి





నాగర్ కర్నూలు పదరా మండలంలో విషాదం నెలకొంది. అకాల వర్షానికి పిడుగు పడి ఇద్దరు మహిళలు మృతి చెందారు. ఒక మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం లోని వ్యవసాయ పొలంలో వేరుశెనగ పంట కూలీ పనులు చేస్తుండగా పిడుగు పడి కోడోనిపల్లి పల్లి గ్రామానికి చెందిన సుంకరి సైదమ్మ (35) ఈధమ్మ (55) ఇద్దరు మహిళలు మృతి చెందారు. రో మహిళ సుంకరి లక్ష్మమ్మ కు తీవ్ర గాయాలు అయ్యాయి.



# అమరావతిలో రూ.600 కోట్లతో ఎన్టీఆర్ ఐకాన్

అమరావతి :ఏపీ రాజధాని అమరావతిలో మరో కీలక నిర్మాణానికి ముందడుగు పడింది. ప్రవాసాంధ్రుల కోసం ఏపీఎన్ఆర్టీ సొసైటీ సంస్థ 'ఎన్ఆర్ ఐకాన్' పేరుతో మూడు దశల్లో (5 ఎకరాల విస్తీర్ణం) 36 అంతస్తుల భారీ భవనానికి సంబంధించి ఫౌండేషన్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది. దాదాపు రూ.600 కోట్ల అంచనా వ్యయంతో జంట టవర్లుగా దీన్ని నిర్మించనున్నారు. ఇందులో నివాస ఫ్లాట్లను, కార్యాలయ ప్రాంతాన్నీ వారికే విక్రయిస్తారు

# ఈ మూల మలుపు ప్రమాదాలకు పిలుపు.

ఏం ఆఫీస్ మూలమలుపు అంటేనే అందరికీ భయం.

నాలుగు లైన్ల రోడ్ల పైన నిత్యం ప్రమాదాలే.




గోదావరిఖని :జి ఎం కాలనీ మూలమలుపు నిత్యం ప్రమాదాలకు నిలయ మైంది. నాలుగు లైన్ల రాజీవ్ రహదారి అయినప్పటికీ ఎప్పుడు నిత్యం ఇక్కడ ప్రమాదాలు ఏర్పడతాయి. సంబంధిత అధికారులు నాలుగు లైన్ల రోడ్ల అయినప్పటికీ ఏలాంటి రక్షణ చర్యలు విస్మరించడంతో ఈ ప్రాంతం డేంజర్ జోన్ గా మారింది. గత కొద్ది రోజులుగా మూలమలుపు దగ్గర ప్రమాదాల జరుగుతు ఉండడంతో గోదావరిఖనిలో హాట్ టాపిక్ గా మారింది.

ఈ మూల మలుపు అంటేనే భయం.

గోదావరిఖని జిఎం కాలనీలోని మూల మలుపు పేరు వినగానే స్థానిక ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. గోదావరిఖని నుండి మంచిరాల వైపు మరియు మహారాష్ట్ర నిత్యం భారీ వాహనాలు బస్సు, లారీలు, ఆటోలు, బైకులు నిత్యం రోడ్డు రద్దీగా ఉండే ఈ ప్రాంతం. రాజీవ్ రహదారి అయిన ఫోర్ లైన్ల పై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు ఏలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. జిఎం కాలనీ మూల మలుపు వద్ద ఏ ప్పటికి ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ట్రాఫిక్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడ లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ఈ జిఎం కాలనీ మూల మలుపు ఎంత ప్రమాదకరమైందంటే గతంలో ఒక వ్యక్తి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మొత్తం మాంసం ముద్దలు అయిన సంఘట గోదావరిఖనిలో కలకలం సృష్టించిన సంఘటనలు ఉన్నాయి. మహారాష్ట్ర మంచిర్యాల, నుండి వచ్చే భారీ వాహనాలు మూలమలుపు మీద బోల్తాపడే సంఘటనలు ఎన్నో ఉన్నాయి. జిఎం కాలనీ మూల మలుపు వద్ద ఎంతోమంది ప్రాణాల తో పాటు ఆస్తి నష్టం కూడా ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రమాద నివారణ రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# జగన్మాత కు ప్రత్యేక పుష్పార్చన'



వసంత నవరాత్రుల్లో ఆరవ రోజైన శుక్రవారం శ్రీ కనక దుర్గ అమ్మవారికి ప్రత్యేక పుష్పార్చన వైభవంగా జరిగింది. కాగడా మల్లెలు, జాజులు, మరువములతో నూతనంగా నిర్మించిన పూజా మండపం ( నటరాజ స్వామి ఆలయ ప్రాంగణం)లో ఉదయం 9 గంటల నుండి పుష్పార్చన వైభవంగా ప్రారంభం అయింది. శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రధాన ఆలయం నుండి పుష్పాలతో మంగళ వాయిధ్యాలు, వేద మంత్రాలు నడుమ ఆలయ అర్చకులు, సిబ్బంది అర్చన ప్రాంగణంకి వెదురు బుట్టలతో పుష్పాలు తీసుకొని విచ్చేసిన అనంతరం ప్రత్యేక పూజలు ప్రారంభం అయ్యాయి.

ఈ పుష్పార్చన కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# రాజన్నను దర్శించుకున్న తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన నేపథ్యంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మరియు సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్ లకు ఆలయ సంప్రదాయం ప్రకారం గా అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికినారు. స్వామివారిని దర్శించుకున్న తదనంతరం కళ్యాణమండపంలో రాజన్న ఆలయ ఈ ఓ కే. వినోద్ రెడ్డి. శేష వస్త్రాలు కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ తాసిల్దార్ విజయప్రకాశ్రావు, వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్, ఏఈఓ లు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి.అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు వరి నరసయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నువ్వురి నరేందర్, మరియు ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో స్వయం సహాయక పొదుపు సంఘాల కీలక పాత్ర

### మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



చిత్తూరుదేశాభివృదిలో స్వయం సహాయక పొదుపు సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, జాతీయ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు,చిత్తూరు పార్లమెంటు సభ్యులు

దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఈ నేపథ్యంలోనే..

మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీ పార్లమెంటులో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు..., గురువారం లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో స్వయం సహాయక పొదుపు సంఘాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, ఉపాధి అవకాశాలు.., దేశాభివృద్ధిలో స్వయం సహాయక పొదుపు సంఘాలు పోషిస్తున్న కీలక పాత్ర..గత ఐదేండ్లతో పాటు ఈ సంవత్సరానికి సంబంధించిన వివరాలను కేంద్ర మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి తోహన్ సాహును అడిగి తెలుసుకునే ప్రయత్నం చేసారు. దీనికి సంబంధిత శాఖ సానుకూలంగా స్పందించడమే కాకుండా ..,తాను కోరిన అంశానికి సంబంధించి వివరాలను కూడా లిఖిత పూర్వకంగా అందజేసినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మీడియాకు వెల్లడించారు. స్వయం సహాయక పొదుపు సంఘాల మహిళలను అన్ని రకాల ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్కు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. మహిళలను మహరాణులుగా చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. అన్ని రకాల రాణిస్తూ.. నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ.., సమాజంలో తామేంటో రుజువు చేస్తున్న.. స్వయం సహాయక పొదుపు సంఘాల ద్వారా భారత సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే ధ్యేయంతో పనిచేస్తోందన్నారు. ఇందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం మహిళల శ్రేయస్సు కోసం సంస్కరణలు తీసుకొచ్చి చేయూతనిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానసపుత్రికగా కొనియాడబడుతున్న స్వయం సహాయక పొదుపు సంఘాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత అందరికీ తెలిసిన విషయమని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు..., చంద్రబాబు నాయుడు కలలను సాకారం చేసే దిశగా కేంద్రం ప్రభుత్వం ఈ బడ్జెట్లో కెటాయింపులు జరపడం ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సితారామన్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారాయన.

# గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ రూరల్ మండల బిజెపి మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్, వేములవాడ రూరల్ మండలంలోని నమిలిగుండు పల్లి, వెంకటంపల్లి, బాలరాజు పల్లి గ్రామాలలో సిసి రోడ్డు పనుల ప్రారంభోత్సవాలకు ప్రజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఈఎస్ ద్వారా వేములవాడ రూరల్ మండలానికి ఒక కోటి నాలుగు లక్షల రూపాయలను మంజూరు చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ కు ఈ నిధుల మంజూరుకు సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావుకు, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, మాజీ మండలాధ్యక్షుడు జక్కుల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు నారాయణ రాజు, మండల కార్యదర్శి వంశీ, బూత్ అధ్యక్షులు మహేష్, తిరుపతి, గోపాల్, జలంధర్, కిషోర్, సంజీవ్, గంగారెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం



**ప్రజాబలం బెల్లంపల్లి నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 04 :** మంచిర్యాల జిల్లాలోని తాండూర్ మండలంలోని గోపాల్ నగర్ గ్రామపంచాయతీలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన లబ్ధిదారులకు ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల పునాది భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి ప్రారంభించిన గౌరవ శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి గారు బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇండ్ల సహకారం అవుతుంది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి మంత్రివర్గంలో నేను కార్మిక శాఖ మంత్రిగా ఉండి ఈ ప్రాంత ప్రజలకు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ధీ అని అన్నారు.ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి గారుఅన్నారు,లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషదాయకంగా ఉందని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరామ్మ ఇండ్లు కట్టించే బాధ్యత నేనే తీసుకుంటానని,అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగిందన్నారు,

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో,నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మా ఇండ్లు కేటాయించడం, జరుగుతుందన్నారు,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్ర తినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మండల అధ్యక్షులు,మండల నాయకులు,అధికారులు, లబ్ధిదారులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం గ్రామంలో కాంగ్రెస్ పాదయాత్ర. పాదయాత్రలో పాల్గొన్న డిసిసి కార్యదర్శి బాలసాని శ్రీనివాస్ గౌడ్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సమ్మిదాన్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగింది. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీసీ కార్యదర్శి బాలసాని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్రం, ను అందించి ప్రతికలుగా నిలిచిన మహనీయులు మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలపై దాడి చేస్తూ, ప్రజల హక్కులను హరిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, విద్వేష భారత్, విధ్వంస భారత్ను నిర్మిస్తున్న తరుణంలో వాటిని నిరసిస్తూ దేశ భవిష్యత్తుకు ఆ మహనీయుల విధానాలు, రాజ్యాంగ పరిరక్షణకై ఏఐసీసీ, పిసిసి ఆదేశాల మేరకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో ప్రారంభించుకున్న ఈ మహెూన్నతమైన కార్యక్రమం బొల్లారం గ్రామంలో విజయవంతంగా పూర్తి చేసుకుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిసిసి కోఆర్డినేటర్ ఆఫీజ్ కు మరియు వేములవాడ రూరల్ మండల కోఆర్డినేటర్ చక్రధర్ రెడ్డికి, వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ బొల్లారం గ్రామ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి( ఏప్రిల్ 4)** మర్పల్లి మండలం పట్లూర్, గ్రామంలోవికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్ గారి ఆదేశాల మేరకు పట్లూర్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ప్రజా పంపిణీ పథకంలో చౌక ధార దుకాణాల ద్వారా అర్హులైన వారికి అందరికీ ఒక వ్యక్తికి ఆరు కిలోల చొప్పున అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మునీ రోదిన్, పంచాయతీ కార్యదర్శి గోపాల్,మాజీ ఎంపీటీసీలు మహేష్, సురేష్, రాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్,సీనియర్ నాయకులు టప్పు అజ్జిజ్, చాట్ల రాకేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు నందు ప్రకాష్, మార్కెట్ డైరెక్టర్ షౌకత్, ముజ్జు,లాలు,గడ్డపు నరసింహులు, మల్లేశం,పృధ్వి, పాపయ్య, గడ్డపు అంజయ్య,హనుమంతు,ప్రశాంత్ యాదవ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలని రాష్ట్ర పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు




**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** శుక్రవారం హైదరాబాదులోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి, జిల్లాల కలెక్టర్లతో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ, ఇప్పటివరకు జిల్లాల వారీగా పంపిణీ చేసిన సన్నబియానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ల ను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ,సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఉన్న పేద ప్రజలందరికీ ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి నిరు పేద ప్రజలకు అందాలని సూచించారు. సన్నబియ్యం రవాణాకు సంబంధించి అదనపు లారీలను సమకూర్చుకోవాలన్నారు.ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారుచేసిన ఆహారాన్ని వారితో కలిసి స్వీకరించాలని సూచించారు.

జిల్లాలో ఇప్పటివరకు పంపిణీ చేసిన సన్నబియానికి సంబంధించిన వివరాలను మంత్రికి, సి ఎస్ కు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వివరించారు.సన్న బియ్యం పంపిణీ పట్ల జిల్లా ప్రజల నుండి మంచి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు.సన్న బియ్యం పంపిణీకి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లను చేశామన్నారు.ప్రతి నెల సన్నబియ్యాన్ని సమయానికి ప్రజలకు పంపిణీ చేస్తామన్నారు. త్వరలోనే సన్న బియ్యం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం తో తయారు చేసిన భోజనాన్ని స్వీకరిస్తామన్నాని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి,డి ఎం సుధాకర్,తదితరులు పాల్గొన్నారు

# గార్డెన్ లేని లాలమ్మ గార్డెన్స్ లో ప్రజా సమస్యలు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 4 ఏప్రిల్ 2025**బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక నాయకులు గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున లాలమ్మ గార్డెన్స్ పరిసర ప్రాంతాలలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు వెల్లబుచ్చిన అభిప్రాయాలు. ఈ మధ్యకాలంలో పెరిగిన ఇంటి పన్ను విధానాన్ని ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తున్నారు. పైగా ఆ.ర్టి.ఐ ద్వారా ప్రభుత్వ అధికారిక ఆర్డరు లేదా సవివర అంశాలను అడిగినను సరియైన సమాచారం ఇవ్వకపోగా ఏ ఆధారము పరిగణలోకి తీసుకొని కొంత మందికి ఆస్తి పన్ను పెంచి మరి కొంతమందికి పెంచక పోవడం విడ్డూరమని, అడిగితే మున్సిపాలటి అధికారుల నుంచి స్పందన లేదని ఆవేదన తెలియజేశారు. ఆస్తిపన్ను కట్టడానికి ఎవరూ వ్యతిరేకం కాదు కానీ పెంచిన విధానాన్ని ప్రతి ఒక్కరు దుయ్య బడుతున్నారు. రోడ్ల నిర్మాణం చేపట్టినప్పుడు డ్రైనేజీ వ్యవస్థ సరిగలేదని, అందుకు భిన్నంగా



ఏర్పరిచిన కారణంగా మరియు ఈ ప్రాంతంలో చిన్న స్థలంలో పెద్ద ఇండ్లు ఉన్న కారణంగా తరచూ డ్రైనేజీ సమస్య తలెత్తు తున్నదనీ వాపోయారు. ఈ ప్రాంతంలో మంచి నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నదనీ మరియు వీరికి హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారి ట్యాంకర్స్ సదుపాయం కూడా సరిగ్గా లేదని తెలుపుతు ఈ కారణంగా ప్రైవేట్ ట్యాంకర్ల మీద ఆధారపడుతున్నామని తెలిపారు. వాహన దారులు ఇక్కడి పెద్ద రహదారిపై అతివేగముగా వెళుతున్న దరిమిలా సదరు రహదారిను దాటడానికి వయోజనులు పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున ఇక్కడ రహదారీపై జీబ్రా క్రాసింగ్ పెట్టడం ఎంతైనా అవసరం ఉన్నదనీ స్థానికులు తెలిపినారు. షేక్ పేట నుంచి పుప్పాలగూడ మీదగా వెళ్లే ఆర్టీసీ బస్సులు బస్టాండ్ వద్ద నిలుపుతున్నారు కానీ పుప్పాలగూడ మీదుగా షేక్పేట్ వెళ్లే బస్సులను ఆపడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తపరిచారు. పై విషయాలలో సంబంధిత అధికారులు స్పందించి స్థానికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, అందే లక్ష్మణ్ రావు, బుద్ధోలు బాబు, సంఘం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, శ్రీనివాస్ చారి, దిలీప్, యాలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, తిరుపతి, బాలాజీ, రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హైద్రాబాద్ లో ఆదిలాబాద్ రంజన్లు



**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం ఏప్రిల్ 04:** రంజన్లు అంటేనే ఆదిలాబాద్ ఆదిలాబాద్ అంటేనే రంజన్లు ఎన్నో సంవత్సరాలుగా అదిలాబాద్ కుమ్మర్లు తయారు చేసే మట్టి పాత్రలో అతి ప్రాముఖ్యత సంతరించుకున్న మట్టి పాత్ర రంజన్, అక్కడ లభించే మట్టిలో నీటిని చల్లబరిచి నీటిలో ఉన్న మలినాలను శుద్ధి చేసే యొక్క గొప్ప గుణం ఆ మట్టిలో ఉన్నది కాబట్టి ఆ మట్టితో చేసిన రంజన్లలో నీళ్ల ఆరోగ్యకరంగా, చల్లదనంగా మరియు రుచికరంగా ఉంటాయి. తెలంగాణలో అదిలాబాద్ రంజన్లను మించిన రంజన్లు ఇంతవరకు రాలేదని చెప్పుకోవాలి, తెలంగాణలో చాలా చోట్ల రంజాన్ లు చేస్తున్నారు అటు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా, ఉమ్మడి నల్గొండ జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా,



ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కూడా చేస్తారు కానీ అదిలాబాద్ రంజన్లంటే వాటికి ఉన్న ప్రాముఖ్యతనే వేరు తెలంగాణ బిసి వెల్ఫేర్ శాఖ వారి ఆధ్వర్యంలో అదిలాబాద్ నుంచి రంజాన్లను కుమ్మర్లు తీసుకొచ్చి శిల్పారామంలో స్టాల్ పెట్టి రంజలను విక్రయించడం జరుగుతుంది. దానిని పూర్తిగా బీసీ వెల్ఫేర్ శాఖనే చూసుకుంటుంది దీనికి తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరి బాలకృష్ణ ప్రజాపతి ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# ఉప్పరపల్లి బార్ అసోసియేషన్ జి.ఎస్ జీ.బందయ్యకు సన్మానం



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 4 ఏప్రిల్ 2025** రంగారెడ్డి జిల్లా ఉప్పరపల్లిలో గల రాజేంద్ర నగర్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయ స్థానం అడ్వకేట్ బార్ అసోసియేషన్ కు జరిగిన అంతర్గత ఎన్నికలలో ముఖ్య కార్యదర్శిగా ఎన్నుకోబడిన జీ.బందయ్య శుక్రవారం రోజున తమ బాధ్యతలను విధి విధానాలతో స్వీకరించిన శుభ సందర్భములో అతనికి శుభాకాంక్షలతో పాటు సముచితంగా పుష్పగుచ్ఛం సమర్పించి దుశ్శాలువ కప్పి సన్మానించిన మణికొండ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, సయ్యద్ రఫీక్, ఎర్రోళ్ల కుమార్, హరిబాబు, వినోద్ కుమార్ తదితరులు.






# స్వాతంత్ర భారత దేశాన్ని కాపాడుకుందాం రాజ్యాంగాన్ని కాపాడుకుందాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్దసాని వేణు

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 04 :** ఏఐసీసీ పిలుపు మేరకు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాలా సురేఖ ఆదేశానుసారం కొర్విచెల్మ గ్రామంలో ప్రజలు అవగాహన.శుక్రవారం ఈ సందర్భంగా ముద్దసాని వేణు మాట్లాడుతూ... దండేపల్లి మండలం లోని కొర్విచెల్మ గ్రామంలో జై బాపు...జై భీమ్...జై సంవిధాన కార్యక్రమం లో భగంగా,స్వాతంత్ర భారత దేశాన్ని కాపాడుకుందాం, రాజ్యాంగాన్నీ కాపాడుకుందాం ప్రజలకు అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొటపలుకుల గటయ్య, మాజీ సర్పంచ్ మాన్కు,సీనియర్ నాయకుడు కారుకురి సత్తయ్య,మల్యాల చంద్రమౌళి,పిసారి సత్తయ్య,రాదేని బాపు, యువ నాయకుడు ముత్తె వేంకటేష్,గొపతి తిరుపతి, సుద్దపల్లి వేంకటేశ్వర్లు, కమలాకర్ రాఘుపతి, రవి,గోవర్ధన్,సాయి కిరణ్,కొర్విచెల్మ గ్రామంలోని

# జి.ఒ 89 అమలు చేయండి చిరు వ్యాపారులను రక్షించండి



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 4 ఏప్రిల్ 2025**చిరు వీధి వ్యాపారుల రక్షణార్థం వారి జీవనోపాధి సరళంగా సాగడానికి అనుకూలముగా భారత పార్లమెంట్ యాక్ట్ 2014 లో అమలు పర్చడం జరిగినది అట్టి చట్టానికి పూర్తి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా 2020 సంవత్సరంలో జూన్ నెల 10 వ తేదీన గవర్నమెంట్ ఆర్డర్ 89 విడుదల చేయడం జరిగినదని ది సిటిజన్స్ కౌన్సిల్ ముఖ్య కార్యదర్శి షేక్ ఆరీఫ్ మొహమ్మద్, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, కార్యదర్శి ఉపెందర్నాథ్ రెడ్డి, కోశాధికారి దిలీప్ కక్కడ్, కమిటీ సభ్యులు బొడ్డు శ్రీధర్, సుమనళిని తది తరులు మునిసిపల్ కమిషనర్ ను కలసి మణికొండ మున్సిపాలిటీ వారు తలపెట్టిన తాయి బజార్ వసూళ్లు చట్ట విరుద్ధమని, వీధి వ్యాపారుల రక్షణ పేరుతో వారిని భక్షణ కావిస్తున్నారని కావున మణికొండ మున్సిపాలిటీ యాక్షన్ ను కాన్సల్ చేయమని డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించడం జరిగినది.

# సర్వైకల్ క్యాన్సర్ నివారణలో రాందేవ్ రావు ఆసుపత్రి మరో ముందడుగు

## సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ తో సర్వైకల్ క్యాన్సర్ పూర్తిగా నివారణ



**కూకట్పల్లి (ప్రజాబలం ) ఏప్రిల్ 04 :** సమాజానికి సేవ చేయడంలో రాందేవ్ ఆసుపత్రి మరో ముందడుగు వేసింది. నేటి బాలలే రేపటి పౌరులన్న మహాత్మా గాంధీ నినాదంతో రాందేవ్ ఆసుపత్రి కార్నర్ స్టోన్ అనే సాఫ్ట్ వేర్ సంస్థ సంయుక్తంగా శుక్రవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఇచ్చారు. రిక్షా పుల్లర్స్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు సుమారు 200 మంది పాల్గొని ఈ సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు విక్రం దేవ్ మాట్లాడుతూ నేటి బాలికలను ఆరోగ్యవంతంగా పెంచితే భవిష్యత్ తరాలు, సమాజం ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతాయన్నారు. పేషెంట్ కి ప్రాణాపాయ స్థితి లో కృత్రిమం గా శ్వాస ను అందించే వెంటిలేటర్ మానిటర్ తో కలిపి రూ. 24 లక్షల రూపాయలను కార్నర్ స్టోన్ సంస్థ ఆసుపత్రికి విరాళం ప్రకటించిందన్నారు.అనంతరం మీరా రావు మాట్లాడుతూ సమాజంలో ని నిరుపేదమహిళలు స్త్రీ సాధికారతను సాధించాలని సూచించారు. సాఫ్ట్ వేర్ సంస్థ నిర్వాహకులు అభిషేక్ గుప్త మాట్లాడుతూ రాందేవ్ రావు ఆస్పత్రి యాజమాన్యం చేస్తున్న అనేక వైద్య, సామాజిక సేవలకు అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులను అభిషేక్ గుప్తా ఘనంగా సన్మానించారు. ఆస్పత్రి ఎండి డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ప్రోగ్రామ్ ను ప్రతి బుధ, శనివారాలలో ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామన్నారు. సర్వైకల్ క్యాన్సర్ ను నివారించడంలో రాందేవ్ ఆసుపత్రి గత రెండు సంవత్సరాలుగా కృషి చేస్తుందన్నారు.వ్యాక్సినేషన్ అనేది ప్రాథమిక నివారణ అని, హెచ్ పి వి కోర్టేస్ట్ అనేది రెండో నివారణ వీటి మీద కూడా అతి తక్కువ రుసుముతో అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. నిరుపేదల ఆరోగ్యానికి అయ్యే అధిక ఖర్చులను నివారించడానికి రాందేవ్ రావు ఆసుపత్రి ఎప్పుడు తన వంతు కృషి చేస్తుందన్నారు. అనంతరం డాక్టర్ ఛాయాదేవి మాట్లాడుతూ రాందేవ్ రావు ఆసుపత్రిలో పనిచేయడం నాకు ఎంతో మానసిక ఆనందాన్ని ఇస్తుందన్నారు. రాందేవ్ రావ్ ఆస్పత్రిలో ఇలాంటి మంచి కార్యక్రమం జరగడం చాలా ఆనందంగా ఉందని ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావులు అన్నారు.ఉషశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్నర్ స్టోన్ సాఫ్ట్ వేర్ సంస్థ నిర్వాహకులు అభిషేక్ గుప్తా, కిరణ్ తనికెళ్ళ, భార్గవి, కె నిశిల్, పవన్,కోర్ కమిటీ సభ్యులు హర్ష పీటర్ జై కార్య, సాయి మహేష్, ప్రణీత కిరణ్ వెంకటేష్ సందీప్ హరీష్, దేవేంద్ర నికిత, హరి చైతన్య మనోహర్, నందిని తో పాటు టీం సభ్యులు పాల్గొన్నారు.

# నటుడు మనోజ్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలి

అమరావతి ప్రముఖ హిందీ నటుడు, దర్శకుడు మనోజ్ కుమార్ గారు మరణం బాధాకరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పరమేశ్వరుణ్ణి ప్రార్థిస్తున్నాను. మనోజ్ కుమార్ భారతీయ చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. తను రూపొందించిన చిత్రాల్లో జాతీయ భావాలను ప్రస్ఫుటంగా... ప్రేక్షకుల మనసుల్ని హత్తుకొనేలా చూపించారు. 'ఉపకార్' చిత్రం ఈ రోజు చూసినా ? నాటి 'జై జవాన్ జై కిసాన్' నినాద నేపథ్యం, ప్రభావం తెలుస్తాయి. రోటీ కపడా ఔర్ మకాన్, క్రాంతి లాంటి చిత్రాలు కూడా అయిదు దశాబ్దాలకు పూర్వం ఉన్న మన సమాజ పరిస్థితులకు అద్దంపడతాయి. దేశం అంటే ప్రేమాభిమానాలు కలిగిన నటుడు, దర్శకుడు అయన. ఆ భావాలే ఆయనకు చిత్ర పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపునిచ్చాయి. మనోజ్ కుమార్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని అన్నారు.

# లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ

## మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 4 (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా: వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు, పుల్కల్ మండలంలోని ఇసోజీపెట్ గ్రామంలో, లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దుర్గారెడ్డి, సీనియర్ నాయకుడు రామచంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు తలారి అంజయ్య, ఎమ్మార్వో వంశీకృష్ణ, ఎంపీడీవో ఆనంద్ మేరీ, డి ఆర్ డి ఓ స్పెషల్ ఆఫీసర్ బాలరాజ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాహీద్ మాట్లాడుత , ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయ మనీ అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రేషన్ కార్డులనుఅందజేస్తామన్నారు, ప్రతి కుటుంబంలోని సభ్యులకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఉచితంగాఅందించడం జరుగుతుందని అన్నారు,అంతో దయ కార్డు ఉన్న ప్రతి కుటుంబ సభ్యులకి 35 కిలోల బియ్యం ఇవ్వడం జరుగుతుందని, ఆరోగ్య భద్రత కార్డు ఉన్నవారికి కుటుంబానికి 10 కేలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యం అందిస్తున్నామని ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాణిక్యం, ఉపాధ్యక్షులు గణపతి, చాంద్ పాషా, తలారి యాదయ్య, గ్రామ ప్రజలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# మూడు రోజులు సీతారామ కళ్యాణ మహోత్సవం వేడుకలు




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 4:**శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు వేడుకలను నిర్వహిస్తున్నట్లు పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం పూజారి డింగరి కృష్ణ కాంతాచార్యులు శుక్రవారము ఒక ప్రకటనలో తెలిపారు.
శుక్రవారం సాయంత్రం 6 గంటలకు పంచ ముఖి హనుమాన్ ఆలయం నుంచి మార్కెట్ వరకు హనుమాన్ దీక్షా స్వాముల శోభయాత్ర ఉంటుందన్నారు. .
శనివారం సాయంత్రం 6 గంటలకు మందమర్రి ఎస్ఐ శివనీతి రాజశేఖర్ ఇంట్లో రాములోరి ఎదుర్కోలు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు.
ఆదివారం పంచముఖి హనుమాన్ ఆలయ సమీపంలోని మిథిల ప్రాంగణంలో సీతారామ కళ్యాణం అనంతరం అన్నదానం కార్యక్రమం ఉంటుందన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ



**కూకట్పల్లి (ప్రజాబలం) ఏప్రిల్ 04** :కూకట్పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ కిచెందిన నరసింహ చారి కి 60,000/ చెక్కు, బాలనగర్ కి చెందిన సరోజ .బీరగోని కి 39,000/- చెక్కు అల్లాపూర్ కి చెందిన రైనీ.భూలక్ష్మి కి 42,500/- చెక్కు మంజూరైనవి. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,03,250/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చెక్కులను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, దండగుల యాదగిరి, రాఘవేందర్, కుక్కల రమేష్, యుగేందర్ , మధు గౌడ్, మేకల రమేష్, మల్లికార్జున్ యాదవ్, మస్తాన్ రెడ్డి, అయాజ్ , ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

## -మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్





**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 4:**రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా (ఐపీఎస్) , మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆదేశాలతో మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో సారంగపల్లి గ్రామంలో శుక్రవారం రోజున నకిలీ పత్తి విత్తనాలపై పోలీసు, వ్యవసాయ శాఖ,రెవెన్యూ శాఖ,పంచాయతీ రాజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అక్కడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని కిరణ్మయి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గుతుందన్నారు. అదేవిధంగా పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని, కౌలు రైతులు కూడా ఈ నకిలీ విత్తనాలను వాడడం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. ఈ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రెండు మూడు క్వింటాళ్లు అధిక లాభం వస్తుందని ఆశ పడితే పంట నష్టపోయిన తర్వాత కూడా మీకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం చెల్లించడదని ప్రజలకు సూచించారు.
మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని ఒకవేళ గుట్టుచప్పుడు కాకుండా దొంగ చాటున వీటిని పంట పొలాల్లో విత్తనాలు నాటుతున్నారని సమాచారం అందిన వెంటనే అక్కడికి వచ్చి పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క రైతు ఫెర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయానికి సంబంధించిన ఏ విత్తనాలు తీసుకున్న తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వారు చెప్పే సూచనలు పాటిస్తే మీకు అధిక దిగుబడి రావడంతో పాటు లాభాలు కూడా రావడం జరుగుతుందన్నారు. గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడడం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందని కాబట్టి ఎవరు కూడా ఇలాంటి నకిలీ విత్తనాలలు అమ్మడం, కొనడం కానీ చేయకూడదని హెచ్చరించారు. ఏ గ్రామంలోనైనా ఈ యొక్క నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎంపీడీవో రాజేశ్వర్, మందమర్రి మండల వ్యవసాయ అధికారిని కిరణ్మయి, ఏఈఓ తిరుపతి, ఏఎస్ఐ మజీద్ తో పాటు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# రేషన్‌కార్డు ఉంటే ఆదాయ ధ్రువీకరణ అవసరం లేదు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** శుక్రవారం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ను నూతనంగా ప్రారంభంచడం జరిగందని ఈ పథకం క్రింద అన్ని కార్పొరేషన్ లకు సంబంధంచిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.
ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా తో కలసి రాజీవ్ యువ వికాసం పథకం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
రాజీవ్ యువవికాసం పథకం కింద దరఖాస్తు చేసేందుకు రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉంటే సరిపోతుందని, ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు.
దరఖాస్తు గడువును ఈ నెల 14 వ తేదీ వరకు పొడగించడం జరిగిందనీ వివరించారు.
మున్సిపాలిటీ, ఎంపిడిఓ కార్యాలయంలో ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలనీ ఆన్నారు
మండల, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని, అని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా %ఎతీఎశీ, జుఎ రాజ% కార్పొరేషన్ అధికారులు నోడల్ అధికారులుగా ఉన్నారని , బ్యాంక్ మేనేజర్లు ఈ కార్యక్రమం పై ఒరియంటేషన్ ఏర్పాటు చేసుకోవాలని ఆన్నారు.
జిల్లా టార్గెట్ 5, 02, 255 సబ్సిడీ 6230.52 బ్యాంక్ లోనూ 1654.49
ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,, %వఎ ఎ౩% కార్పొరేషన్ మనోహర్, సీఈఓ, %ఎజూశీ%, బ్యాంక్ అధికారులు, సంభందిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలో నిలిచే న్యాయ వాదుల తుది జాబితా.




**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:**కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ కు ఈనెల 11 వ తేదీన జరగబోయే ఎన్నికలో నిలిచే అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారి కాసుగంటి మాధవ రావు విడుదల చేశారు. శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణలు అనంతరం అధ్యక్ష పదవికి మల్లయ్య దయ్యాల, నాగరాజ్ లింగంపెల్లి, వేణు గోపాల్ కొరివి లు ఉపాధ్యక్షా పదవికి ప్రకాశ్ కొత్త, రమేశ్ చందా, శ్రీనివాస్ రావు పెంచాల, సయ్యద్ సాబిర్ లు, జనరల్ సెక్రటరీ పదవికి అరుణ్ కుమార్ కందుల, భూమా చారి చెల్లోజు , కిరణ్ కుమార్ చంద్రపాటి, మల్లేశ్ బూడిద, ప్రదీప్ కుమార్ రాజ్ చాతురాజు లు, జాయింట్ సెక్రటరీ పదవికి దేవా కిషన్ సుంకే, శ్రీదర్ రావు సిరికొండ, శ్రీనివాస్ పెరుక లు, కోశాధికారి పదవికి సంపత్, ముద్దసాని, శ్రీదర్ కీర్తి, లైబ్రరీ సెక్రటరీ పదవికి మహమ్మద్ కబీరుద్దీన్, ప్రభాకర్ తుమ్మ, రాజేశ్ బోదపట్ల లు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పదవికి బలరాం గూగులోతు, సయ్యద్ మోబిన్ లు, మూడు సీనియర్ ఈ సి సభ్యులకు గాను ఏడుగురూ, మూడు జూనియర్ ఈ సి సభ్యులకు గాను ఏడుగురూ ఎన్నికల పోటిలో ఉన్నారు. మహిళ ప్రతినిధి పదవికి రజనీ గాంధీ శ్రీరామోజు ఒక్కరే నామినేషన్ వేశారని ఎన్నికల అధికారి కాసుగంటి మాధవ రావు పేర్కొన్నారు . ఉదయం 8.30 నిమిషాల నుండి మధ్యానం 3 గంటల వరకూ పోలింగ్ జరుగుతుందని, అదే రోజు రాత్రి ఫలితాల ను ప్రకటిస్తామని తెలిపారు.

# సీతారాముల కళ్యాణం నేపథ్యంలో రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో ప్రతి సంవత్సరం సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. శ్రీరామ నవరాత్రి ఉత్సవంలో భాగంగా రోజు శ్రీ లక్ష్మీ సమేత అనంతపద్మనాభ స్వామి వారికి పంచోపనిషత్ ద్వారా మహాభిషేక పూజ, శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక పూజ, పుణ్యవచనం అంకురార్పణ యాగశాల ప్రవేశం, మూలమంత్ర వహనం కార్యక్రమాలు చేసినట్లు అర్చకులు తెలిపారు.
రాత్రి ప్రదోషకాల పూజ, గ్రామ సేవా కార్యక్రమాలు ఉంటాయని అర్చకులు పేర్కొన్నారు.

## ఆఫ్ లైన్ ద్వారా రాజీవ్ యువ వికాసం ధరఖాస్తులు
## మేడ్చెల్ జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 4:** ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేందాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించడమైనదని, సెలవు దినాలలో కూడా ప్రజాపాలన కేంద్రాలు పనిచేస్తాయని, ఆఫ్ లైన్ ద్వారా కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని మేడ్చెల్ జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా తెలిపారు.

శుక్రవారం మున్సిపల్ కమీషనర్లతో జరిగిన టెలికాన్ఫరెన్సులో అదనపు కలెక్టరు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఎక్కువ మంది నిరుద్యోగులు ఉపయోగించుకోవాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఈ నెల 14 వరకు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. ప్రజాపాలన కేంద్రాల వద్ద అన్ లైన్ లోనే కాకుండా ఆఫ్ లైన్ లో కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సెలవు దినాలలో కూడా ఈ కేంద్రాలు పని చేస్తాయని ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఆఫ్ లైన్ లో స్వీకరించిన ధరఖాస్తులను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసి జాగ్రత్తగా భద్రపరచాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టరు ఆదేశించారు. కొన్ని మున్సిపాలిటీలలో మైనారిటీ ధరఖాస్తులు ఏమి రానందున, మైనారిటీ వర్గాలలో ఎక్కువ మందికి ఈ పథకం ద్వారా లబ్ధిచేకూరాలని మైనార్టీ వర్గ ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను మతపెద్దలతో మసీదులలో, చర్చిలలోఈ పథకం గురించి ప్రచారం చేయాలని సూచించారు. మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయ స్థాయిలలో ప్రచారం చేసి అధిక సంఖ్యలో ధరఖాస్తులు చేసుకునేల చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. 25 శాతం సింగిల్ ఉమెన్, వితంతు లకు, 5 శాతం దివ్యాంగులకు కూడాఈ పథకంలో కల్పించవలసి ఉన్నందున వారు కూడా ధరఖాస్తు చేసుకునేలా సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలని అదనపు కలెక్టరు ఆదేశించారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 4:** మందమర్రి పట్టణంలోని శ్రీపతి నగర్ ప్రాంతానికి చెందిన ఓర్సు వెంకటి అనే కూలీ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబానికి తెలుగుదేశం ఆధ్వర్యంలో నిత్యాసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్ మాట్లాడుతూ ఓర్సు వెంకటి కుమారుడు గత ఐదు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోవడంతో కడు పేదరికంలో ఉన్న వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు టిడిపి పెద్దపల్లి పార్లమెంటు అధ్యక్షులు సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు బియ్యం నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి జూపాక సంధ్య, బండి రమ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందేలా పంపిణీ ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహించాలి

### రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** నిరుపేద కుటుంబాల కడుపు నింపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో అర్హత గల ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు,పౌర సరఫరాల శాఖ అధికారులతో సన్నబియ్యం పంపిణీ, రేషన్కార్డులు, ప్రజల స్పందన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా కొనసాగించాలని, అర్హత గల ప్రతి లబ్దిదారుడికి చౌకధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. ప్రభుత్వం రేషన్కార్డు కలిగిన కుటుంబాలలోని ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పేద ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ కార్డులు కలిగిన పేద ప్రజలందరికీ ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అందాలని, సన్నబియ్యం రవాణాకు సంబంధించి అదనపు లారీలను సమకూర్చుకోవాలని తెలిపారు.పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు లబ్దిదారుల ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో తయారు చేసిన ఆహారాన్ని లబ్దిదారులతో కలిసి స్వీకరించాలని, సన్న బియ్యం పంపిణీపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచించారు.చౌకధరల దుకాణాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రజాపాలన, గ్రామసభలలో నూతన రేషన్కార్డులు, కార్డులలో పేర్ల మార్పులు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి అర్హత గల వారికి త్వరగా రేషన్కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా రేషన్కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని,ప్రజా ప్రతినిధుల సమన్వయంతో చౌకధరల దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి పంపిణీ చేస్తున్నామని,చౌకధరల దుకాణాల వద్ద ప్రజల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. సన్నబియ్యం పంపిణీ పట్ల ప్రజల నుండి మంచి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన రేషన్కార్డులు,కార్డులు పేర్ల మార్పులు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి అర్హత గల వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు,జిల్లా మేనేజర్ శ్రీకళ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాను సందర్శించిన జి.ఎం (హెచ్.ఆర్.డి) కార్పొరేట్ జి.రఘుపతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 4:** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జి.ఎం (హెచ్.ఆర్.డి) కార్పొరేట్ జి.రఘుపతి మందమర్రి ఏరియాను సందర్శించిన సందర్భంగా జనరల్ మేనేజర్ కార్యాలయంలో మందమర్రి ఏరియా జి. ఏం జి.దేవేందర్ మరియు ఏరియా సీనియర్ అధికారులు శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా యొక్క స్థితిగతులను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఏరియా ఇంజనీర్ డీ.జీ.ఎం (ఈ అండ్ ఎం), వెంకటరమణ, డీ.జీ.ఎం ఐ.ఈ.డి రాజన్న, డీ.జీ.ఎం (ఎఫ్ అండ్ ఏ ) ఆర్.వి.ఎస్ ఆర్.కే ప్రసాద్, డివై, పి.ఎం మైత్రేయ బందు, ఐ.టీ సీనియర్ ప్రోగ్రామర్ రవి పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో వైభవంగా రాములోరి కళ్యాణం నిర్వహించాలి.
## ఆలయ ఉద్యోగుల సమావేశంలో ఆదేశించిన ఈవో కే.వినోద్ రెడ్డి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ యందు శ్రీరామ నవరాత్రి ఉత్సవం సందర్భంగా తేదీ 06-04-2025 ఆదివారం రోజున శ్రీ సీతారాముల దివ్య కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించుటకు శుక్రవారం రోజున ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ యందు ఆలయ ఈవో కే. వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి రోజున రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం ను తిలకించడానికి అశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేయాలని ఆలయ ఉద్యోగులకు సూచించారు. ఈ నేపథ్యంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాములోరి కళ్యాణానికి వచ్చు భక్తులకు మంచినీటి సరఫరా మరియు క్యూలైన్ల ఏర్పాటు, పారిశుద్ధ్య పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు, కళ్యాణ వేదిక లాంటి ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలియజేశారు. సిబ్బందికి కేటాయించిన విధులను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా తేదీ06-04-2025 ఆదివారం రోజున ఉదయం గంటలు 11:55 నిమిషాల నుండి శ్రీ సీతారామచంద్రస్వామి వారాల దివ్య కళ్యాణోత్సవం( భక్తోత్సవం ), తదుపరి పూర్ణాహుతి మరియు సాయంత్రం రథోత్సవం జరుగును. రాత్రి డోలోత్సవం ( వసంతోత్సవం) తో కార్యక్రమం ముగుస్తుందని రాజన్న ఆలయ ఈవో తెలిపారు.

ఈ సమావేశంలో ఆలయ ఈ ఈ, డిఈలు, ఏఈఓ లు, పర్యవేక్షకులు, ఎస్పీఎఫ్ ఏఎస్ఐ, సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఐ.ఎన్. టి. ఎస్. ఓ. ఒలంపియాడ్ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల జోరు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలంపియాడ్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనపరిచారని, ఈ పరీక్షలో 593 మంది విద్యార్థులు పాల్గొనగా. 344 మంది విద్యార్థులు రెండవ విభాగంలో ప్రతిభ కనబరిచారని, ఫిబ్రవరి నెలలో జరిగిన తుది పరీక్షలో 189 మంది విద్యార్థులు ఎంపికైనట్లు శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ సుదేశ్ కుమారి తెలిపారు. వీరిలో ఒకరికి గ్రాండ్ ప్రైజ్ (లాప్ టాప్)88 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్,53 మందికి ప్రత్యేక బహుమతులు,47 మంది విద్యార్థులకు కన్సోలేషన్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారని, ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం ముద్రకోలా రాజు, కోఆర్డినేటర్ పి. ప్రవీణ్, అకాడమిక్ డీన్ టీ. అంజయ్య గౌడ్, సీ ఇంచార్జ్ కె. అరుణ్ కుమార్, మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, స్కూల్ ఇన్చార్జి ఏడి సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణం ఏర్పాట్లను పరిశీలించిన వేములవాడ ఏ ఎస్ పి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), తేదీ 06-04-2025 ఆదివారం** రోజున ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అట్టహాసంగా జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవమునకు రాజన్న ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చు సందర్భంలో ఆలయంలో జరిగిన ఏర్పాట్లను వేములవాడ అడిషనల్ ఎస్పి శేషాద్రిని రెడ్డి, రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, తొక్కిసేలాంటివి జరగకుండా చూడాలని స్థానిక సీఐ కి సూచించారు. పటిష్టమైన భారీకేట్లు ఏర్పాటు చేయాలని, ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఆలయ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్, రాజన్న ఆలయ డి ఈ మైపాల్ రెడ్డి, ఏ ఈ రామకృష్ణారావు, ఏ ఈ ఓ జి. అశోక్ కుమార్ పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com